www.prajanaava.in
Telugu Daily
# ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
పేజీలు : 08 | వెల రూ.5.00
Published from: Karimnagar, Circulated to : Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar
హైదరాబాద్ | సంపుటి : 02 సంచిక : 179 | సోమవారం | 9 డిసెంబర్ , 2024


ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
తెలుగు రాష్ట్రాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న
ప్రజానావ దినపత్రికలో అతి తక్కువ ధరకే ప్రకటనలివ్వండి!
వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
☎ : 99484 33277 / 7288825681


03

## 16న తెలంగాణకు రానున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

శీతకాల విడిది కోసం హైదరాబాద్‌కు రాక


బొల్లారం రాష్ట్రపతి భవన్‌లో బస


03

## ఆసిఫాబాద్ జిల్లాలో పులుల సంచారం

ప్రత్యేక ప్రణాళికతో ముందుకు

పీసీసీఎఫ్ డోబ్రియాల్


03

## మావోయిస్టుల మెరుపుదాడి

ఛత్తీస్‌గఢ్‌రాష్ట్రం బీజాపూర్ జిల్లాలోని పోలీస్ బేస్ క్యాంప్‌పై అటాక్

కొనసాగుతున్న ఎదురు కాల్పులు

ఇన్‌ఫార్మర్‌నెపంతో మహిళ హత్య

# తెలంగాణ తల్లి విగ్రహం మార్పు మూర్ఖత్వం

## ప్రభుత్వాలు చేయాల్సిన పనులు ఇవేనా?



- కాంగ్రెస్ ప్రభుత్వం అన్నిరంగాల్లో విఫలం
- ఫిబ్రవరి తర్వాత పార్టీలో అన్ని కమిటీ ఏర్పాటు
- కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డ కేసీఆర్

**తెలంగాణలోని అధికార కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత తీవ్ర విమర్శలు చేశారు. తెలంగాణ తల్లి విగ్రహం మార్పు మూర్ఖత్వమని అన్నారు. ప్రభుత్వాలు చేయాల్సిన పనులు ఇవేనా? అని ప్రశ్నించారు.**

హైదరాబాద్, డిసెంబర్8: డిసెంబర్ 9 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో కేసీఆర్ ఆదివారం ఎర్రవెల్లిలోని తన ఫామ్‌హౌస్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహాన్ని

మిగతా 2 లో



# సాగరతీరం.. అద్భుతం

- ట్యాంక్‌బండ్ పరిసరాల్లో సందడే సందడి
- వీక్షించిన సీఎం రేవంత్, మంత్రులు
- భారీగా తరలివచ్చిన నగర జనం
- రాహుల్ సిప్లిగంజ్ మ్యూజికల్ నైట్

## ఎయిర్‌షో అదుర్స్

హైదరాబాద్, డిసెంబర్8: ప్రజాపాలన విజయోత్సవాలు ట్యాంక్‌బండ్‌పై అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఆదివారం సాయంత్రం హైదరాబాద్‌లోని హుస్సేన్‌సాగర్ వద్ద నిర్వహించిన ఎయిర్ షో విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఉన్నతాధికారులు, ప్రజలు హాజరై ప్రదర్శనను తిలకించారు. దీంతో ట్యాంక్ బండ్ పరిసరాల్లో సందడి

మిగతా 2 లో





# జన పరిపాలన నా గమనం

పేదల సంక్షేమం నా గమ్యం


ఆకాశమే హద్దుగా ఆనందాల పండుగ

ప్రజా పాలనలో తొలి వసంతోత్సవం.


ప్రజాపాలనపై సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు

02

# నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు


02

*నేటి నుంచి అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఇందుకు సంబంధించి గవర్నర్ నుంచి ఆమోదం లభించింది. దాంతో శాసనసభ కార్యదర్శి నర్సింహాచార్యులు ఉత్తర్వులను జారీ చేశారు. అసెంబ్లీతో పాటే శాసన మండలి సమావేశాలు కూడా సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి.*



03

# తక్కువ ధరకే నెట్

ఫైబర్‌నెట్ సేవలను ప్రారంభించిన మంత్రి శ్రీధర్‌బాబు

# బీజేపీలో నక్సలైట్లు లేరా?

## ఈటల, బొడిగే శోభక్క ఎవరు?

బండి సంజయ్ వ్యాఖ్యలు బాధించాయి

బండి ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

ఎన్‌కౌంటర్ లేని తెలంగాణ

మంత్రి సీతక్క భావోద్వేగం



.. వివరాలు 2లో

# కాంగ్రెస్‌లో నాకు మంచి దోస్తులున్నారు!

## సీఎం చాన్స్‌ను రేవంత్‌రెడ్డి పాడుచేసుకుంటున్నారు

మూసీ పేరుతో పేదలను రోడ్డున పడేయడం సరికాదు

అబద్ధాల పునాదుల మీద కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది

నేను ఏ పార్టీలోనైనా రాణించగలను

బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ఆసక్తికర వ్యాఖ్యలు



హైదరాబాద్, డిసెంబర్8: కాంగ్రెస్ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసమే ఫోర్త్ సిటీ పేరుతో భూసేకరణ చేస్తుందని ఈటల రాజేందర్ ఆరోపించారు. సీఎం రేవంత్ ఏడాది పాలనపై భారతీయ జనతా పార్టీ పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ స్పందించారు. ప్రజామోదం లభించేలా ఆయన పాలన లేదన్నారు. రేవంత్ వ్యక్తిగత ఇమేజ్ కోసం

మిగతా 2 లో




# రైతుల కోసం ధరణి కొత్త యాప్

## అసెంబ్లీ సమావేశాల్లో బిల్లు ఆమోదిస్తాం

- రైతుకు మంచి జరిగే ప్రతీ సూచన స్వీకరిస్తాం
- ప్రతీ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు
- మంత్రి పొంగులేటి కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్, డిసెంబర్8: రైతుల కోసం ధరణి కొత్త యాప్ ను ప్రభుత్వం తీసుకు వస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసులురెడ్డి తెలిపారు. ధరణి కొత్త యాప్ సామాన్య ప్రజలకు చాలా ఉపయోగపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా హైదరాబాద్ నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి

మిగతా 2 లో

# సీఎం రేవంత్‌రెడ్డి ఆ బిరుదుకు అర్హుడు..

- అందులో ఆయనది మేజర్ కంట్రిబ్యూషన్
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు
- కాంగ్రెస్‌పాలనపై బీఆర్ఎస్‌చార్జ్‌షీట్‌విడుదల



*సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా.. ఆదివారం హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో "ఏడాది పాలన-ఎడతెగని వంచన" పేరుతో బీఆర్ఎస్ ఛార్జిషీట్‌ను హరీష్ రావు విడుదల చేశారు.*

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..

2 సోమవారం 9 డిసెంబర్ 2024

# 16న తెలంగాణకు రాష్ట్రపతి

**హైదరాబాద్, డిసెంబర్8:** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 16వ తేదీన తెలంగాణకు చేరుకుంటారు. శీతకాల విడిది కోసం ముర్ము 21వ తేదీ వరకు హైదరాబాద్ బొల్లారం రాష్ట్రపతి భవన్‌లో బస చేస్తారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 17న ఆంధ్రప్రదేశ్ లో పర్యటించనున్నారు. గుంటూరులోని మంగళగిరి ఎయిమ్స్ వైద్య కళాశాల స్నాతకోత్సవానికి ముర్ము హాజరు కానున్నారు. రాష్ట్రపతి రాక సందర్భంగా జిల్లా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎయిమ్స్ సంబంధిత వైద్యాధికారులతో పాటు నగర పాలక, రెవెన్యూ తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించి ఏర్పాట్ల పై పలు సూచనలు చేశారు. రాష్ట్రపతి పాల్గొనే సదస్సు ప్రధాన ఆడిటోరియాన్ని పరిశీలించి కార్యక్రమంలో పాల్గొనే వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రపతి మంగళగిరికి చేరుకొని ఎయిమ్స్ లోకి వచ్చే మార్గం, తిరిగి వెళ్లే మార్గంలో అధికారికంగా చేపట్టాల్సిన భద్రత ఏర్పాట్లను సంబంధిత అధికారులు దగ్గర ఉండి పర్యవేక్షించాలని ఆదేశించారు. అధికారులు, ప్రముఖుల వాహన పార్కింగ్ ఏర్పాట్ల పై సూచనలు చేశారు.

# సాగర తీరం.. అద్భుతం

మొదటి పేజీ తరువాయి

వాతావరణం నెలకొన్నది. ఎయిర్ షో సుమారు 25 నిమిషాల పాటు సాగింది. వైమానిక దళానికి చెందిన 9 సూర్యకిరణ్ విమానాలు పలు విన్యాసాలతో ఆకట్టుకున్నాయి. వీక్షించడానికి నగరంతోపాట శివారు ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. అలాగే, నెక్లెస్ రోడ్, హెచ్ఎండీఏ గ్రౌండ్స్ సమీపంలో ఏర్పాటు చేసిన పలు స్టాళ్లను ప్రముఖ సినీతారలు సందర్శించి సందడి చేశారు. హీరోయిన్లు మీనాక్షి చౌదరి, అంజలితో పాటు మరి కొందరు సినీనటులు హెచ్ఎండీఏ గ్రౌండ్ సమీపంలో ఏర్పాటు చేసిన హ్యాండ్ క్రాఫ్ట్స్, ఫుడ్ స్టాళ్లను సందర్శించారు. అనంతరం, ఐమాక్స్ గ్రౌండ్‌లో ప్రారంభమైన రాహుల్ సిప్లిగంజ్ మ్యూజికల్ కాన్సర్టు హాజరయ్యారు. ఇప్పటికే ట్యాంక్ బండ్ పరిసరాలు భారీగా వచ్చిన జనంతో సందడిగా మారాయి. కాగా రేపు ఉత్సవాలు ముగియనుండగా సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు.

# మావోయిస్టుల మెరుపుదాడి



**భద్రాచలం, డిసెంబర్8:** వరుస ఎన్‌కౌంటర్లలో సహచరులను కోల్పోతూ తీవ్ర ఆగ్రహంతో ఉన్న మావోయిస్టులు.. ప్రతి చర్యగా ఛత్తీస్‌గఢ్‌రాష్ట్రం బీజాపూర్ జిల్లాలో పోలీస్ బేస్ క్యాంప్‌పై మరోసారి మావోయిస్టులు విరుచుకుపడ్డారు. ఆదివారం తెల్లవారుజామున పామేడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జీడిపల్లి 2 పోలీస్ క్యాంప్‌పై మావోయిస్టులు దాడి చేశారు. ఈ క్రమంలో పోలీసులు.. మావోయిస్టులకు మధ్య ఎదురు కాల్పులు భారీగా కొనసాగాయి. రాకెట్ లాంచర్‌లతో మావోయిస్టులు.. క్యాంప్‌పై దాడి చేశారు. ఈ ఎదురు కాల్పుల్లో ఇద్దరు జవాన్లు గాయపడ్డారు. తోటి జవాన్లు వారిని సమీప ఆస్పత్రికి తరలించారు. కాగా ఆ రెండు రోజుల వ్యవధిలోనే మ-రోసారి దాడి చేశారు. ఈ దాడుల వెనుక కేంద్ర కమిటీ అగ్రనాయకుడు హిడ్మా ఉన్నట్లు నిఘా వర్గాల సమాచారం. ఈ నేపథ్యంలో తెలంగాణ ఛత్తీస్‌గడ్ సరిహద్దులో హై అలర్ట్ ప్రకటించారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. కాగా శుక్రవారం (డిసెంబర్ 6వ తేదీ) రాత్రి ఛత్తీసగఢ్.. బీజాపూర్ పామేడు సమీపంలోని జీడిపల్లి సీఆర్‌పీఎఫ్ క్యాంపుపై మావోయిస్టులు దాడి చేశారు. మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు, పీఎల్‌జీఏ మొదటి బెటాలియన్ నాయకుడు మాద్వి హిడ్మా ఆధ్వర్యంలో జరిగినట్లుగా భావిస్తున్నారు. ఈ దాడి దాదాపు 6 గంటల పాటు సాగింది. వందల మంది మావోయిస్టులు పాల్గొన్నట్లుగా తెలుస్తోంది. జీడిపల్లిలో సీఆర్‌పీఎఫ్-228కి చెందిన 2 క్యాంపులు ఏర్పాటు చేస్తున్నారు. మొదటిది పూర్తయింది. నిర్మాణంలో ఉన్న రెండో క్యాంపుపై గురువారం అర్ధరాత్రి మావోయిస్టులు కాల్పులకు పాల్పడ్డారు. లేజర్ గైడెడ్ బాంబులైన బ్యారెల్ గ్రెనేడ్ లాంచర్లను (బీజీఎల్స్) వినియోగించారు. ఈ ఘటనలో ఇద్దరు జవాన్లు గాయపడ్డారు. ప్రతిగా బలగాలు ప్యారా బాంబులు వేశాయి. కాగా, కాల్పుల సమయంలో బీజాపూర్ జిల్లా కీలక పోలీస్ అధికారులు క్యాంపుల్లోనే ఉన్నట్లు సమాచారం. మరోవైపు క్యాంపు నిర్మాణంలో పని చేస్తున్న కూలీలు, ట్రాక్టర్ డ్రైవర్లు, సమీప గ్రామస్థులు భయాందోళన చెందారు. సీఆర్‌పీఎఫ్ క్యాంప్‌లను మావోయిస్టులు వ్యతిరేకిస్తున్నారని, పీఎల్‌జీఏ వారోత్సవాల నేపథ్యంలోనే దాడికి పాల్పడ్డారని బలగాలు చెబుతున్నాయి. ఈ ఏడాది జనవరి 16న పామేడు సమీపంలోని ధర్మారం క్యాంపుపై వందలమంది దాడికి దిగారు. శుక్రవారం దాడి జరిగిన ప్రదేశం.. జీడిపల్లి క్యాంపునకు కేవలం ఆరు కిలోమీటర్ల దూరంలో ఉంది. తెలంగాణ సరిహద్దులోని చర్ల మండలానికి ఇవి 8 నుంచి 14 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి.

# కాంగ్రెస్‌లో నాకు మంచి దోస్తులున్నారు!

మొదటి పేజీ తరువాయి



తహతహలాడుతున్నారన్నారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో ఆరు మోసాలు, అరవైఆరు అబద్ధాలని విరుచుకుపడ్డారు. ఏడాదిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఆదివారం ఆయన ఓ టీవీ చానల్ వేదికగా జరిగిన 'వాట్ తెలంగాణ థింక్స్ టుడే కాంక్లేవ్'లో పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరును తప్పుబట్టారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను పోల్చలేమన్నారు. కేసీఆర్ కుటుంబం కోసం పనిచేశారన్న విమర్శలు వచ్చాయన్నారు. మోదీకి ప్రజలే కుటుంబమన్నారు. మోదీ ప్రతీక్షణం దేశం కోసమే ఆలోచిస్తారన్నారు. గత పదేండ్ల ప్రపంచం మొత్తం భారత్ వైపు చూసేలా చేసిన ఘనత ఒక్క నరేంద్ర మోదీకే తగ్గుతుందన్నారు. కవితను అరెస్ట్ చేయలేదు కాబట్టి బీజేపీ-బీఆర్ఎస్ ఒక్కటి అంటూ కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేసిందన్నారు. అబద్ధాల పునాదుల మీద కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. అలాగే తెలంగాణలో అర్బన్ నక్సలైట్లతో కూడిన ప్రభుత్వం ఉందన్న బీజేపీ నేతల ఆరోపణలతో తాను ఏకీభవించడం లేదన్నారు. అది వారి వ్యక్తిగత అభిప్రాయమన్నారు. 2023లో తెలంగాణలో అధికారం మిస్ అయిందన్నారు ఈటల రాజేందర్. మోదీ విజన్ ఉన్న లీడర్ అన్న ఆయన, ప్రజల ఆలోచనా విధానాలకు అనుగుణంగా ముందుకెళ్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసమే ఫోర్త్ సిటీ పేరుతో భూసేకరణ చేస్తుందని ఈటల రాజేందర్ ఆరోపించారు. కోట్ల రూపాయల ధర పలికే భూమిని మార్కెట్ రేటుకు తీసుకోవడం సరికాదన్నారు. మూసీ పునరుజ్జీవానికి బీజేపీ వ్యతిరేకం కాదన్నారు ఈటల రాజేందర్. పేదల ఇళ్లను కూల్చేస్తే ఆ ధరను లెక్కించి ఇవ్వాలన్నారు. బుల్డోజర్లు క్రిమినల్స్ ఇళ్లపైకి వెళ్తే తప్పులేదన్నారు. కానీ తమ కష్టార్జితంతో ఇల్లు కట్టుకున్నవారి పైకి తీసుకెళ్లడం సరికాదన్నారు.

# జన పరిపాలన నా గమనం

**హైదరాబాద్, డిసెంబర్8:** డిసెంబర్ 9న సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించబోతున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ప్రజాపాలన మొదటి సంవత్సరం విజయవంతంగా పూర్తి చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో చేపట్టిన పలు అంశాలను ప్రస్తావిస్తూ ఎక్స్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. ఏడాది పాలనలో రుణమాఫీ, పంట బోనస్, ఉద్యోగాల కల్పన, పెట్టుబడుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రికార్డు సృష్టించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణ ప్రజల సహకారంతోనే ఇదంతా సాధ్యమైందని ఆయన అన్నారు. డిసెంబర్ 9న సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించబోతున్నట్లు సీఎం చెప్పుకొచ్చారు. ప్రజాపాలన మొదటి సంవత్సరం విజయవంతంగా పూర్తి చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో చేపట్టిన పలు అంశాలను ప్రస్తావిస్తూ ఎక్స్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. మరోవైపు ప్రజాపాలన విజయోత్సవాల ముగింపు వేడుకలు మూడ్రోజులపాటు అంగరంగ వైభవంగా జరుగుతున్న విషయం తెలిసిందే.



## సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్ ఇలా..

"తెలంగాణ ప్రజలందరి నమ్మకానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. నేను నా ప్రజలతో కొన్ని విషయాలు పంచుకోవాలని అనుకుంటున్నా. ఈ మొదటి సంవత్సరంలో వ్యవసాయ రుణాల మాఫీ, పంట బోనస్, ఉద్యోగాల కల్పన, పెట్టుబడుల్లో మీ ప్రభుత్వం రికార్డు సృష్టించింది. మన రాష్ట్ర మహిళా సంక్షేమ పథకాలు, కులగణన, పర్యావరణ కేంద్రీకృత పట్టణాభివృద్ధి విధానాలను పక్క రాష్ట్రాలు సైతం అనుకరిస్తున్నాయి. నేను మీ ప్రభుత్వం సాధించిన కొన్ని కీలక విజయాలు మరోసారి గుర్తు చేయాలని అనుకుంటున్నా"అని అన్నారు. మహిళా సంక్షేమం కోసం ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత గృహ విద్యుత్, రూ.500లకే వంట గ్యాస్ సిలిండర్, 25 లక్షల మంది రైతులకు వ్యవసాయ రుణాల మాఫీ, రూ.21వేల కోట్లు రైతుల ఖాతాల్లో నేరుగా జమ, ఎంఎస్పీ కంటే ఎక్కువ ఉన్న సన్న బియ్యం క్వింటాకు రూ.500 బోనస్, రైతులకు 24/7 ఉచిత విద్యుత్, 4 లక్షల మందికి ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులు జరుగుతున్నాయి, అధికారం చేపట్టిన మొదటి ఏడాదిలోనే యువతకు 55 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రైవేట్ రంగంలో లక్షల ఉద్యోగాలను సృష్టించి, 12 ఏళ్లలో అత్యల్ప నిరుద్యోగిత రికార్డు నమోదు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లకు శంకుస్థాపనలు, మాదక ద్రవ్యాలు నిర్మూలన, మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా యుద్ధం, యంగ్ ఇండియా స్కిల్ విశ్వవిద్యాలయం, స్పోర్ట్స్ విశ్వవిద్యాలయాల ఏర్పాటు, గత తొమ్మిది నెలల్లో ఎఫ్‌డీఐలు రెట్టింపు, గత 11 నెలల్లో మొత్తం పెట్టుబడులు 200 శాతానికి పైగా పెరిగాయి, క్లైమేట్ క్రైసిస్ సవాళ్లను ఎదుర్కొనేందుకు అర్బన్ రీఇమాజినేషన్ ప్రోగ్రామ్‌ను చేపట్టి దేశంలోనే హైదరాబాద్‌ను మొదటి నగరంగా మార్చడం, భారీ వృద్ధి, జీవన సౌలభ్యాన్ని నిర్ధారించడానికి ఫ్యూచర్ సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో రీజనల్ రింగ్ రోడ్, రీజనల్ రింగ్ రైలు, రేడియల్ రోడ్లు, మెట్రో రైల్, భారతదేశపు మొట్టమొదటి ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ సిటీతో సహా అనేక ఇతర ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను నిర్మించడం, తెలంగాణలో సమగ్ర కులగణన, హైదరాబాద్ నగరంలో త్వరలో ట్రాన్స్‌జెండర్ మార్షల్స్ ద్వారా ట్రాఫిక్‌ను నిర్వహించే భారతదేశపు మొదటి నగరంగా అవతరించబోతున్నాం" అని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు.







# తెలంగాణ తల్లి విగ్రహం మార్పు మూర్ఖత్వం



మొదటి పేజీ తరువాయి

మార్చడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మార్పులు చేసుకుంటూ పోతే ఎలా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అసెంబ్లీ సమావేశాలకు హాజరుకావాలని.. అంశాలవారీగా ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయాలని చెప్పారు. అసెంబ్లీ సమావేశాల్లో రైతుబంధు తెచ్చిన ఉద్దేశం, ప్రయోజనాలు వివరించాలని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరం ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్నిరంగాల్లో విఫలమైందని కేసీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్నిరంగాల్లో విఫలమైందని కేసీఆర్ ఆరోపించారు. ప్రత్యేకించి విద్య రంగంలో, గురుకుల విద్యాసంస్థల్లో విఫలమైందని.. దీనిని ఎండగట్టాల్సిన అవసరం ఉందని కేసీఆర్ అన్నారు. అలాగే మూసీ పునరుజ్జీవం, హైడ్రా విషయంలో ప్రభుత్వ వైఖరిని ఎండగట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో సాగుతున్న నిర్బంధ పాలన గురించి అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించాని అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టో వాగ్దానాల ఆధారంగా వారి ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపాలని చెప్పారు. ఫిబ్రవరిలో నిర్వహించే బహిరంగ సభలో సర్కారు వైఖరిని ఎండగడతామని తెలిపారు. ఫిబ్రవరి తర్వాత పార్టీలో అన్ని కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు. కమిటీల ఏర్పాటు తర్వాత సభ్యత్వ నమోదు ఉంటుందని తెలిపారు. ఫిబ్రవరిలో నిర్వహించే బహిరంగ సభలో సర్కారు వైఖరిని ఎండగడతామని తెలిపారు. ఫిబ్రవరి తర్వాత పార్టీలో అన్ని కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు.

## అసెంబ్లీలో నిలదీస్తామన్న కేటీఆర్

ప్రజా సమస్యలపై అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్. తెలంగాణ తల్లి విగ్రహ రూపురేఖలు మార్చడంపై ఆయన మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమ చరిత్ర, అస్థిత్వంపై అవగాహన లేకుండా.. బాధ్యతారాహిత్యంగా కాంగ్రెస్ సర్కారు వ్యవహరిస్తోందని కేటీఆర్ విమర్శించారు. ఆయన ఆదివారం మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజల మనోభావాలను గాయపరుస్తోందని.. ప్రజల ఆవేదనకు బీఆర్ఎస్ గొంతుకగా నిలుస్తుందని కేటీఆర్ చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపై అసెంబ్లీ, మండలిలో నిలదీస్తామన్నారు. గ్రామ పంచాయతీలలో నిధుల కొరతను ప్రశ్నించారు. సర్పంచులు, మాజీ సర్పంచులకు బిల్లులు చెల్లింపులు జరగడం లేదని మండిపడ్డారు. పల్లెప్రగతి ద్వారా దేశంలో అత్యుత్తమ గ్రామాలుగా తెలంగాణ గ్రామాలు నిలిచినప్పటికీ.. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు పల్లె అభివృద్ధిని దెబ్బతీస్తున్నాయని విమర్శించా రు కేటీఆర్. దళితబంధు పథకం అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. అందుకే చెల్లింపులు జరగడం లేదన్నారు. రైతుబంధు రెండో విడత నిధుల విడుదల ఆలస్యం రైతుల కష్టాలను పెంచిందని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, లక్ష కోట్ల బడ్జెట్ వంటి హామీలను అమలు చేయలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీపైనా బీఆర్ఎస్ ప్రశ్నిస్తుందన్నారు.

# రైతుల కోసం ధరణి కొత్త యాప్

మొదటి పేజీ తరువాయి

వచ్చిన తరువాత ధరణిలో కొన్ని మార్పులను తీసుకొచ్చామని తెలిపారు. అసెంబ్లీ సమావేశాల్లో బిల్లు ఆమోదిస్తామని పేర్కొన్నారు. రైతుకు మంచి జరిగే ప్రతీ సూచన స్వీకరిస్తామని స్పష్టం చేశారు. అర్హులైన పేదలకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు కేటాయింపు జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు ఒక విడత మాత్రమే ఇచ్చి ఊరుకోమని, ప్రజా పాలనలో ఎవరైతే ఇందిరమ్మ ఇల్లు అడిగారో వారందరిలో అర్హులను గుర్తించి అందరికీ ఇళ్లను మంజూరు చేస్తామని చెప్పారు. తొలి విడత మాత్రం సొంత స్థలం ఉన్న పేదలకు ప్రాధాన్యత ఇస్తామని, నిరుపేదలకే ఇళ్ల కేటాయింపు జరుగుతుందని ఆయన చెప్పారు. ఇంటి నిర్మాణం కోసం కేటాయించే



ఐదు లక్షల రూపాయలు నాలుగు విడతలుగా అందచేస్తామని తెలిపారు. పోర్టల్ నిర్వహణను ఈనెల 01వ తేదీ నుంచి విదేశీ సంస్థ నుంచి ఎన్ఐసీకి మార్చామని తెలిపారు. 2020 ఆర్వోఆర్ చట్టంలో లోపాలు సరి చేసి 2024 ఆర్వోఆర్ చట్టం తీసుకొస్తున్నామని తెలిపారు. కొత్త చట్టాన్ని రేపటి నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ఆమోదింపజేస్తామని తెలిపారు. ధరణి కొత్త యాప్, కొత్త చట్టం సామాన్య ప్రజలకు చాలా ఉపయోగపడుతుందని తెలిపారు. గత ప్రభుత్వం వీఆర్ఓ వ్యవస్థను రాత్రికి రాత్రే రద్దు చేసిందని.. కానీ రెవెన్యూ గ్రామాలకు ఒక అధికారి ఉండాలని స్థానికులు కోరుకుంటున్నట్టు పొంగులేటి చెప్పారు.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
సోమవారం
9 డిసెంబర్ 2024


# నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు



**హైదరాబాద్, డిసెంబర్8 :** రేపటి నుంచి అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఇందుకు సంబంధించి గవర్నర్ నుంచి ఆమోదం లభించింది. దాంతో శాసనసభ కార్యదర్శి నర్సింహాచార్యులు ఉత్తర్వులను జారీ చేశారు. అసెంబ్లీతో పాటే శాసన మండలి సమావేశాలు కూడా సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ఖరారయ్యాయి. డిసెంబర్ 9వ తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. సోమవారం ఉదయం 10.30 గంటలకు శాసన సభ, శాసన మండలి సమావేశాలు ప్రారంభం కానున్నాయి. అసెంబ్లీ సమావేశాలకు సంబంధించి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ నోటిఫికేషన్ విడుదల చేశారు. నేటి నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు జరగనున్నాయి. ఉదయం 10:30గంటలకు శాసనసభ, శాసన మండలి ఉభయ సభలు ప్రారంభం అవుతాయి. మొదటి రోజు తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణపై అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన చేయనున్నారు. సభలో ఏడు చట్ట సవరణ బిల్లులను ప్రభుత్వంప్రవేశ పెట్టనుంది.

## కేసీఆర్ వస్తారా..

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి ఇప్పటి వరకు జరిగిన



అసెంబ్లీ సమావేశాల్లో ఒక్కసారి మాత్రమే అది కూడా ఒక్క రోజు మాత్రమే ప్రతిపక్షనేత కేసీఆర్ సభకు హాజరయ్యారు. బడ్జెట్ ప్రవేశపెట్టే సమయంలో అసెంబ్లీకి హాజరైన కేసీఆర్.. ఆ రోజు సమావేశం ముగియక ముందే వెళ్లిపోయారు. ఈసారైనా అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ హాజరవుతారా.. లేదా.. అనేది ఆసక్తికరంగా మారింది. ఒక వేళ కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలకు హాజరైన ప్రభుత్వ పెద్దల నుంచి రియాక్షన్ ఎలా ఉంటుందనేది మరింత ఆసక్తికరంగా మారింది.

## గవర్నర్ ఆమోదం..

ఈ నెల 9వ తేదీ నుంచి అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఇందుకు సంబంధించి గవర్నర్ నుంచి ఆమోదం లభించింది. దాంతో శాసనసభ కార్యదర్శి నర్సింహాచార్యులు ఉత్తర్వులను జారీ చేశారు. అసెంబ్లీతో పాటే శాసన మండలి సమావేశాలు కూడా సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. 9న ఉదయం 10.30 గంటలకు ఉభయ సభలు ప్రారంభమవుతాయి. ఈ సమావేశాల్లో రెండు కొత్త బిల్లులను ప్రవేశపెట్టనున్నారు. పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లు, రికార్డ్స్ ఆఫ్ రైట్స్(ఆర్‌వోఆర్) బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. గతంలో ఇద్దరు వరకు సంతానం ఉన్న వారికి మాత్రమే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఉండేది. అయితే ప్రభుత్వం దీనిని సవరించి ముగ్గురి సంతానం ఉన్నా పోటీ చేసే అవకాశం కల్పించబోతోంది.

## సభ ముందుకు ఐదు ఆర్డినెన్సులు

నేడు శాసన సభ ముందుకు ఐదు ఆర్డినెన్సులు, రెండు వార్షిక నివేదికలు రానున్నాయి. తెలంగాణ జీతాలు, పింఛన్ల చెల్లింపు, అనర్హతల తొలగింపు (సవరణ) ఆర్డినెన్సును సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశ పెట్టనున్నారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ (సవరణ) ఆర్డినెన్సు 2024ను సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టనున్నారు. హైదరాబాద్ మహానగర పాలక సంస్థ (సవరణ) ఆర్డినెన్సు 2024ను సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశ పెట్టనున్నారు. తెలంగాణ వస్తువుల, సేవల పన్ను (సవరణ) ఆర్డినెన్సు 2024ను సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టనున్నారు. తెలంగాణ పంచాయతీ రాజ్ (సవరణ) ఆర్డినెన్సు 2024ను సభలో మంత్రి సీతక్క ప్రవేశ పెట్టనున్నారు. తెలంగాణ విద్యుత్ ఆర్థిక సంస్థ లిమిటెడ్ 9వ వార్షిక నివేదిక 2022-23 ప్రతిని సభకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నివేదించనున్నారు. తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ లిమిటెడ్ 7వ వార్షిక నివేదిక 2021-22 ప్రతిని సభకు మంత్రి కొండా సురేఖ నివేదించనున్నారు.

## ఆర్‌వోఆర్ బిల్లు..

దీనికి సంబంధించినదే పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లు. అలాగే ప్రస్తుత రెవెన్యూ చట్టంలో మార్పులు చేసి, కొత్త రెవెన్యూ చట్టాన్ని తీసుకొచ్చేందుకు ఆర్‌వోఆర్ బిల్లును సభలో ప్రవేశపెట్టి ఆమోదింపజేసుకోనుంది. అలాగే ఇదివరకు ఉన్న గ్రామ సహాయకులు(వీఏవో), గ్రామ రెవెన్యూ అధికారుల(వీఆర్వో) తరహాలో ప్రభుత్వం ఒక కొత్త పోస్టును సృష్టించి, నియామకాలు చేయనుంది. సర్వీసులో ఉన్న కొంత మందిని, ప్రత్యక్ష ఎంపిక ద్వారా మరికొంత మందిని ఈ పోస్టుల్లో నియమించే అవకాశాలున్నాయి. ఇలాంటి అంశాలన్నీ ఆర్ఓఆర్ బిల్లులో ఉన్నాయి. ఈ కొత్త బిల్లులు కాకుండా మరో ఐదు ఆర్డినెన్స్‌లను సభలో ప్రవేశపెట్టి ఆమోదించనుంది.

## వీటిపైనే చర్చ

ఈ సమావేశాల్లో రైతు భరోసా పథకంపై కీలక చర్చ జరగనుంది. దీని విధివిధానాలపై ఇప్పటికే ప్రభుత్వం ఒక ముసాయిదాను తయారు చేసింది. రైతు భరోసా సహాయాన్ని ఎన్ని ఎకరాలకు పరిమితం చేయాలి, ఎలాంటి భూములకు ఇవ్వాలి, కౌలు రైతుల సంగతి ఏమిటి వంటి అంశాలపై చర్చించనున్నారని సమాచారం.

## కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏడాది పూర్తి

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తైన నేపథ్యంలో.. ఈ అసెంబ్లీ సమావేశాలు మరింత రసవత్తరంగా మారే అవకాశం కనిపిస్తోంది. ముఖ్యంగా ఈ సమావేశాల్లో కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలన, రుణమాఫీ, హైడ్రా, మూసీ ప్రక్షాళణ, రైతు భరోసా వంటి కీలక అంశాలపై చర్చ జరిగే అవకాశం కనిపిస్తోంది. ఇక ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు ప్రతిపక్షం.. గురుకుల పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్ కేసులు, లగచర్ల ఘటన, రైతు భరోసా, బోనస్ వంటి అంశాలపై చర్చకు పట్టుపట్టే అవకాశం కనిపిస్తోంది. వీటన్నింటికంటే మరో ముఖ్యమైన అంశం ఈ సమావేశాల్లో మరింత ఉత్కంఠ రేపనుంది.

## పెన్షన్ పెంపుపై నిర్ణయం..

పంచాయతీ ఎన్నికలకు ముందే ఆసరా పెన్షన్, రైతు భరోసా పథకం కింద ఇచ్చే మొత్తాన్ని పెంచేందుకు రేవంత్ సర్కారు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ఎలక్షన్స్‌కు ముందు పెన్షన్, రైతు భరోసాను పెంచితే ప్రభుత్వానికి మంచి పేరుతో పాటు పార్టీకి మైలేజీ వస్తుందని భావిస్తున్నారట. అసెంబ్లీ సమావేశాలు, పంచాయతీ ఎన్నికల మీద ఫోకస్ పెట్టిన సీఎం రేవంత్.. ఇంకోవైపు ప్రతిపక్షాలను కూడా టార్గెట్ చేయాలని అనుకుంటున్నారట. ఇందులో భాగంగానే కొండపోచమ్మ సాగర్ దగ్గరలోని మాజీ మంత్రి హరీష్‌రావు ఫామ్‌హౌస్‌పై విచారణ జరిపించాలని డిసైడ్ అయ్యారట. పెన్షన్ పెంపుపై నిర్ణయం తీసుకునే అవకాశాలు ఉన్నాయి.

## సర్పంచ్ ఎన్నికలు అప్పుడే..

డిసెంబర్ 7వ తేదీతో రేవంత్ సర్కార్ ఏడాది కాలం పూర్తి చేసుకుంది. దీంతో మంత్రివర్గ విస్తరణ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలిసింది. మరోవైపు పంచాయతీ ఎన్నికలపై కూడా గవర్నమెంట్ కసరత్తు చేస్తోందని తెలుస్తోంది. త్వరలో సర్పంచ్ ఎలక్షన్స్ నిర్వహించాలని భావిస్తోందట.



# బీజేపీలో నక్సలైట్లు లేరా?

- ఈటల, బొడిగే శోభక్క ఎవరు?
- బండి సంజయ్ ఆ వ్యాఖ్యలు బాధించాయి
- బండి ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి
- ఎన్‌కౌంటర్ లేని తెలంగాణ
- మంత్రి సీతక్క భావోద్వేగం

**హైదరాబాద్, డిసెంబర్8 :** బీజేపీలో నక్సలైట్ల భావాజాలం ఉన్న వారు లేరా? అని మంత్రి సీతక్క ప్రశ్నించారు. ఆదివారం మహబూబాబాద్ లో మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నక్సలైట్ వ్యక్తులు ఉన్నారని అని కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రశ్నిస్తున్నారని, వాళ్ల పార్టీలో ఉన్న క్సలైట్ల గురించి ఏమి చెబుతారన్నారు. పశ్చిమబెంగాల్ లో నక్సలైట్ ఉద్యమంలో పనిచేసిన వ్యక్తులకు కూడా ఎంపీ, ఎమ్మెల్యేల టికెట్లు ఇచ్చారు కదా! అని బండి సంజయ్ ని నిలదీశారు. ఈటల రాజేందర్, బుడిగ శోభతో పాటు మరికొందరు నక్సలిజం భావాజాలం కలిగిన వ్యక్తులు అని గుర్తు చేశారు. ఎవరి దయాదాక్షిణలు లేకుండా తాను నాలుగు సార్లు ములుగు ప్రాంతం నుంచి ఎమ్మెల్యేగా ప్రజల ఆశీస్సులతో గెలుపొందినట్లు మంత్రి సీతక్క అన్నారు. ఎవరి దయాదాక్షిణ్యాల మీద ఆధారపడకుండా ప్రజాప్రతినిధిగా ఎన్నికయ్యానని చెప్పారు. ఇలాంటి మాటలు తనను చాలా బాధ కలిగిస్తుందని అన్నారు. ఒకవేళ తననే టార్గెట్ గా బండి సంజయ్ మాట్లాడాలి అనుకుంటే తన పేరు పెట్టి మాట్లాడాలని సూచించారు. నేరుగా బండి సంజయ్ తనపై కామెంట్స్ చేయండి , కానీ క్యాబినెట్ అంతటిని అనడం సరికాదని అన్నారు. బీజేపీ మద్దతుతో టీడీపీ నుంచి గతంలో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యానని గుర్తుచేశారు. వరంగల్, కరీంనగర్ పోరాటాల గడ్డ అని.. ఈ విషయం బండి సంజయ్ తెలుసుకోవాలని మంత్రి సీతక్క చెప్పారు. బీజేపీ అగ్ర నాయకులు మోదీ, అమిత్ షాలు మావోయిస్టులను జన జీవన స్రవంతిలోకి రమ్మని అంటుంటే బండి సంజయ్ తమను అర్బన్ నక్సలెట్స్ అనడం శోచనీయమన్నారు. తాను మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచి తనను చాలా విధాలుగా సోషల్ మీడియాలో ట్రోల్ చేసి మనసును నొప్పించారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలా బాధగా ఉందని భావోద్వేగానికి లోనయ్యారు. బండి సంజయ్ తన వాఖ్యలను వెనుక్కు తీసుకోవాలని మంత్రి సీతక్క డిమాండ్ చేశారు. ఎన్‌కౌంటర్ లేని తెలంగాణ, శాంతి భద్రతల తెలంగాణనే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే పేదలకు ఇళ్లు, భూములు పంపిణీ చేశామన్నారు. అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. కేసీఆర్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తామని రైతులను మోసం చేసిందని ఆరోపించారు. అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. మార్కెట్ పదవులు పొందగానే సరిపోదు.. అంకిత భావంతో పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్వాకంతో రైతులకు రుణాలు రీ షెడ్యూల్ చేయకపోవడంతో రుణమాఫీ అర్హతను కోల్పోయారని మంత్రి సీతక్క తెలిపారు.

# తక్కువ ధరకే నెట్

### ఫైబర్‌నెట్‌సేవలను ప్రారంభించిన మంత్రి శ్రీధర్‌బాబు





**హైదరాబాద్, డిసెంబర్8:** తక్కువ ధరకే ఇంటర్నెట్ సదుపాయం కల్పించే టీ ఫైబర్ సేవలను ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదివారం ప్రారంభించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రజా విజయోత్సవాల్లో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. టీ ఫైబర్ ద్వారా మొబైల్, కంప్యూటర్, టీవీ వినియోగించవచ్చని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. ఈ సేవలను పరిశీలించి మరింత సౌకర్యవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. టీ ఫైబర్ ద్వారా సంగారెడ్డి జిల్లా శ్రీరాంపూర్ వాసులతో ఆయన మాట్లాడారు. మీ సేవ మొబైల్ యాప్‌ను కూడా మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఇందులో కొత్త సేవలను అందుబాటులోకి తెచ్చారు. రైతులకు రుణమాఫీ, బోనస్ కోసం మొబైల్ అప్లికేషన్ ప్రారంభించినట్లు తెలిపారు మంత్రి శ్రీధర్ బాబు. అడెక్స్‌హెచ్‌డీఎఫ్‌బ్యాంక్ రైతు రుణాలను రెండు రోజుల్లోనే పొందేలా యాప్ తీసుకువచ్చామన్నారు. మొబైల్‌లోనే మీ సేవ సర్వీసులు పొందేలా యాప్ రూప కల్పన చేశారు. మీ సేవలో మరో తొమ్మిది రకాల సర్వీసులను ప్రభుత్వం యాడ్ చేసినట్లు తెలిపారు. గ్యాప్ సర్టిఫికేట్.. సిటిజన్ నేమ్ చేంజ్ వంటి తొమ్మిది రకాల అంశాలను కొత్తగా అందుబాటులోకి తెచ్చామని మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. ఇన్ని రోజులు ఫిజికల్‌గా వెళ్లి తీసుకునే అంశాను ఇక నుంచి మీ సేవ యాప్ నుంచే పొందే అవకాశం కల్పించామని మంత్రి తెలిపారు. అన్ని విభాగాల్లో మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామన్నారు. పరిశ్రమలు ఏర్పాటు చేసి అభివృద్ధి ముందుకు సాగించాలని పని చేస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. డ్రగ్స్ కట్టడికి విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించేలా మిత్రా యాప్ రూపొందించామని మంత్రి తెలిపారు. చిన్న, మధ్య తరగతి సంస్థలను ఎంకరేజ్ చేయాలని పదేళ్ల తర్వాత కొత్త ఎంఎస్ఎంఈ పాలసీ తీసుకువచ్చామని చెప్పారు.




# రేవంత్ ఆ బిరుదుకు అర్హుడు


### మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు



**హైదరాబాద్, డిసెంబర్8:** సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా.. ఆదివారం హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో "ఏడాది పాలన-ఎడతెగని వంచన" పేరుతో బీఆర్ఎస్ ఛార్జిషీట్‌ను హరీష్ రావు విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన హరీష్ రావు.. రాష్ట్రంలో ఎక్కడ నిరసన చెలరేగినా.. ప్రభుత్వంపై ప్రజలు తిరగబడినా ప్రతిపక్షం కుట్రే అని ప్రచారం చేయడం సీఎం రేవంత్ రెడ్డికి రివాజుగా మారిందని దుయ్యబట్టారు. వరద బాధితుల నుంచి హైడ్రా బాధితుల దాకా.. లగచర్ల నుంచి దిలావర్ పూర్ దాకా.. నిరుద్యోగుల నుంచి పోలీసుల దాకా.. ఎవరు రోడ్డెక్కినా వారి వెనుక ప్రతిపక్షమే ఉందంటున్నారని విమర్శించారు. చివరకు గురుకులాల్లో ఫుడ్ పాయిజన్లు జరిగి విద్యార్థులు ప్రాణాలు కోల్పోతే కూడా ప్రతిపక్షాల కుట్ర అంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నవ్విపోదురుగాక నాకేటి సిగ్గు అన్నట్టు సీఎం రేవంత్ రెడ్డి అనేకమార్లు తన అజ్ఞానాన్ని బయటపెట్టుకుంటున్నాడని హరీశ్‌రావు చెప్పుకొచ్చారు. సీఎం పదవినే రేవంత్ రెడ్డి నవ్వులపాలు చేస్తున్నాడని విమర్శించారు. హైదరాబాద్ చుట్టూ 3 సముద్రాలున్నాయట.. తెలంగాణలో భాక్రానంగల్ ప్రాజెక్టు ఉందని, దిల్‌సుఖ్‌నగర్‌లో విమానాలమ్ముతారని చెప్పి రేవంత్ రెడ్డి తన అజ్ఞానాన్ని బయటపెట్టుకున్నారని విమర్శించారు. పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని రేవంత్ రెడ్డి అంటున్నారని హరీశ్‌రావు తెలిపారు. జీతం పద్దులు చూస్తే లక్షా 60 వేల ఉద్యోగాలు ఇచ్చారని ఎవరికైనా అర్థమవుతుందన్నారు. మరోవైపు.. మల్లన్న సాగర్‌లో 50 వేల ఎకరాలు మునిగాయని.. అక్కడి నిర్వాసితులకు ఒక్క ఇల్లు కట్టలేదని నోటికొచ్చినట్టు అబద్ధాలు చెప్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి.. దుర్భాషా దురంధరుడు అనే బిరుదుకు అర్హుడని.. ఆ బిరుదు ఆయనకు ఇవ్వచ్చని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. మైకు దొరికితే చాలు.. పండబెట్టి తొక్కుతా.. చీరుతా.. చింపుతా.. సంపుతా.. గుడ్లు పీకి గోటీలాడుతా.. యాప శెట్టుకు కట్టేసి లాగుల తొండలిడుస్తా.. అని తీవ్రమైన పదజాలంతో రేవంత్ రెడ్డి చెలరేగిపోతాడంటూ హరీష్ రావు విమర్శించారు. బుల్డోజర్‌తో తొక్కిస్తం.. మానవ బాంబులై చంపేస్తం.. అని టెర్రరిస్టుల్లా రెచ్చగొడతాడన్నారు. నా కొడకల్లారా.. ఒక్కొక్కన్ని పండబెట్టి తొక్కి పేగులు తీసి మెడలేసుకొని ఊరేగుతా అని ఉన్మాదిలా వాగుతాడన్నారు. బాడీ షేమింగుకు బ్రాండ్ అంబాసిడర్ అని... పిల్లలను సైతం బాడీ షేమింగ్ చేసిన రేవంత్ రెడ్డి, తనలాంటి వాళ్లను చేయడంలో పెద్ద ఆశ్చర్యం లేదన్నారు. రాజకీయ పరిభాషను దిగజార్చడంలో రేవంత్ రెడ్డిది మేజర్ కంట్రిబ్యూషన్ అని హరీష్ రావు చెప్పుకొచ్చారు. హైదరాబాద్ నగరంలో సంవత్సరానికి ముగ్గురు పోలీస్ కమీషన్లు మారారు.. ట్రాన్స్ కో సీఎండీలు నలుగురు మారారని కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్ రావు విమర్శలు గుప్పించారు. శాంతిభద్రతల్లో ప్రభుత్వం ఘోరంగా విఫలం అయింది. రాజకీయ కక్షసాధింపులు ఎక్కువయ్యాయి. ఎన్నడూలేని విధంగా మతకలహాలు జరుగుతున్నాయి. చట్టం కాంగ్రెస్ పార్టీ చుట్టం అయింది. శాంతిభద్రతల పరిరక్షణలో హోంమంత్రిగా ఉన్న సీఎం రేవంత్ రెడ్డి పూర్తిగా విఫలం అయ్యారని హరీశ్ రావు విమర్శించారు. రేవంత్ రెడ్డి పాలనలో సంక్షేమం బంద్ అయింది. ఏడాదిలో ఒక్క ఇల్లు అయినా రేవంత్ రెడ్డి కట్టారా అంటూ ప్రశ్నించారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించి బస్సుల సంఖ్యను తగ్గించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో 4 లక్షల 26 వేల కోట్లు మాత్రమే అప్పులు అయ్యాయి. కానీ, ఏడు లక్షల కోట్లు అప్పులు చేశామని కాంగ్రెస్ నేతలు గోబెల్స్ ప్రచారం చేస్తున్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం సంవత్సరంలోనే లక్ష కోట్లు అప్పులు చేసిందని హరీశ్ రావు అన్నారు.

# కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో పులుల సంచారం

● ప్రత్యేక ప్రణాళికతో ముందుకు ● పీసీసీఎఫ్ డోబ్రియాల్



**ఆసిఫాబాద్, డిసెంబరు 8:** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో పులుల సంచారం పెరిగిందని, వాటి ఆవాసాల అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటున్నట్లు రాష్ట్ర అటవీశాఖ పీసీసీఎఫ్ (ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్) ఆర్ఎం డోబ్రియాల్ అన్నారు. జిల్లాలో మూడురోజుల పర్యటన అనంతరం కలెక్టరేట్‌లో ఆదివారం వైల్డ్‌లైఫ్ పీసీసీఎఫ్ ఏలుసింగ్ మెర్రు, జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, డీఎఫ్‌వో నీరజ్‌కుమార్ టిబ్రెవాల్, సీసీఎఫ్ రాజలింగంతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పులులు మనుషులపై అనవసరంగా దాడి చేయవన్నారు. మహారాష్ట్రలోని తడోబా, తిప్పేశ్వర్ అభయారణ్యల నుంచి పులుల రాక పెరిగిందన్నారు. ప్రస్తుతం పులులు ఆవాసం కోసం వెతుక్కుంటున్నాయన్నారు. కాగజ్‌నగర్ అటవీప్రాంతం అనువుగా ఉండటంతో ఆ ప్రాంతాన్ని పులుల అవాసకేంద్రంగా అభివృద్ధి చేయడానికి రానున్న రోజుల్లో ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. తడోబా నుంచి కవ్వాల్ టైగర్ రిజర్వుకు కుమరంభీం జిల్లా కారిడార్‌గా ఉందన్నారు. పులులను అటవీశాఖ అధికారులు వదిలారని సామాజిక మధ్యమాల్లో రావడం సరికాదన్నారు. పులులను పట్టుకోవాలంటే ఎన్‌టీసీఏ(నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ) అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. పులుల రక్షణకు ప్రత్యేక కార్యచరణతో ముందుకు వెళతామన్నారు. రానున్నరోజుల్లో అన్ని శాఖల అధికారుల సమన్వయంతో అభివృద్ధిపనులపై సమావేశం నిర్వహిస్తామన్నారు. గ్రామాల్లో పులులపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఎకోటూరిజం అభివృద్ధికిచర్యలు తీసుకుంటున్నామన్నారు. గడ్డి భూముల అభివృద్ధి ప్లాంటేషన్‌పై ప్రత్యేక దృష్టిసారించినట్లు పేర్కొన్నారు. ఈసందర్భంగా అటవి అధికారులకు ఆయుధాల ఏర్పాటు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదన పంపించినట్లు పేర్కొన్నారు. పోలీసు స్టేషన్‌ల వలె ప్రత్యేకంగా ఆయుధాల నిర్వహణకు స్టేషన్లు లేకపోవడంతో ఆయుధాల నిర్వహణ కష్టతరమవుతుందన్నారు. కలెక్టర్ వెంకటేష్ దోత్రే మాట్లాడుతూ గ్రామాల్లో అటవీ, పోలీసుశాఖ సమన్వయంతో ప్రజలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. గ్రామాల్లో సమావేశాలు, టాంటాంల ద్వారా పులుల నుంచి తీసుకోవాల్సిన రక్షణ చర్యలను చేపడుతున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో ఎఫ్‌డీవో వినయ్‌కుమార్ సాహు, ఎఫ్ఆర్వోలు గోవింద్‌సింగ్ సర్ధార్, సరోజరాణి, జ్ఞానేశ్వర్, డీప్యూటీఆర్వో యోగేష్ కులకర్ణి తదితరులు పాల్గొన్నారు.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..


### కవితా భారతి ఆధ్వర్యంలో

# కవి సమ్మేళనం




**ప్రజానావ, సిరిసిల్ల:** భగవద్గీత 700 శ్లోకాల పరమార్థం.. 18 అధ్యాయాలుగా విభజించబడిహిందువుల పవిత్రగంథ్రంగా విరజిల్లుతుందని కవులు పేర్కొన్నారు. గీత జయంత్యుత్సవాలు పురస్కరించుకొని కవితా భారతి ఆధ్వర్యంలో ఆదివారం కవి సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు భగవద్గీతను స్మరించుకుంటూ తమ కవితలను వినిపించారు. మహా భారతం జరిగి 5వేల సంవత్సరాలు గడిచినా, శ్రీకృషుడు, అర్జునునికి ఉపదేశించిన భగవద్గీత ప్రతి గడపలోని పూజా మందిరంలో పూజలందుకుంటుందన్నారు. ఈ కవి సమ్మేళనంలో కవితా భారతి అధ్యక్షుడు డా.నర్సన్, శ్రీకృష్ణ భక్తుడు భూమయ్య, విశ్రాంత ఉపాధ్యాయులు కాటిపెల్లి రాజిరెడ్డి, నక్క బాలరాజు, గూడూరి బాలరాజు, వీరగోని అంజనేయులు, జక్కని భూపతి, మల్లారం రాజేశ్వరరావు, కథకులు మురళి, మైసమ్మ, లోగిలి మౌనిక సహాయకురాలితో పాటు ఉపాధ్యక్షుడు కొండబత్తిని రాజేందర్ పాల్గొన్నట్లు కవితా భారతి ప్రధాన కార్యదర్శి మారుపాక కృష్ణ పేర్కొన్నారు.

## ఉపాధ్యాయుడిపై దాడిని ఖండిస్తున్నాం: ఎస్టీయూటీఎస్

**ప్రజానావ, సిరిసిల్ల:** పెద్దపల్లి జిల్లాలో వ్యాయామ ఉపాధ్యాయుడిపై జరిగిన దాడిని ఖండిస్తున్నట్లు ఎస్టీయూటీఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ పేర్కొంది. ఉపాధ్యాయుడు మందలించకుండా విద్యార్థులను, క్రమశిక్షణ కలిగిన ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడం అసాధ్యం. నిబద్ధత కలిగిన సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు, ఎంతో మంది విద్యార్థులను రాష్ట్ర , జాతీయ స్థాయిలో మెరికలను తయారు చేయడంలో ఎంతగానో కృషి చేసిన ఉపాధ్యాయుడు విద్యార్థి తప్పు చేశాడని మందలిస్తే విద్యార్థి తండ్రి సంబంధిత ఉపాధ్యాయుడి పై దాడి చేయడం సరియైన చర్య కాదన్నారు. ఏదైనా ఇబ్బంది ఉంటే ప్రధానోపాధ్యాయులకు పిర్యాదు చేయాలే తప్ప, దాడి చేయడం సమాజ తిరోగమనానికి సంకేతమన్నారు. దాడి చేసిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిబద్ధత, అంకితభావం కలిగిన ఉపాధ్యాయులపై ఈగ వాలినా ఊరుకునేది లేదని, ఇలాంటి చర్యల్ని ఎస్టీయూటీఎస్ ఖండిస్తుందని పేర్కొన్నారు.

## ఏఎంసీ చైర్మన్ ఎల్లయ్యకు సన్మానం



**ప్రజానావ, కోనరావుపేట:** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన కచ్చకాయల ఎల్లయ్యను మండల శాలివాహన కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శాలివాహన సంక్షేమ సంఘం నాయకులు ఆదివారం ఎల్లయ్య నివాసంలో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనను చైర్మన్‌గా నియమించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల శాలివాహన కుమ్మరి సంఘం అధ్యక్షుడు పరుశరాములు, మాజీ ఉపసర్పంచ్ వంగపల్లి దేవరాజు, బిక్కునూరి భూమలింగం, మొగిలిపాలెం మల్లేశం, వంగపెల్లి బాలయ్య, రామచంద్రం, రాము, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ తప్పును కప్పిపుచ్చుకునేందుకే

## ఆర్ఎంపీపై ఆరోపణలు

**ఆర్ఎంపీ, పీఎంపీల సంఘం జిల్లా అధ్యక్షుడు అజయ్ కుమార్**

**ప్రజానావ, ఆసిఫాబాద్ :** ప్రభుత్వం తన తప్పును కప్పిపుచ్చుకునేందుకే ఆర్ఎంపీపై ఆరోపణలు దిగుతున్నారని ఆర్ఎంపీ, పీఎంపీల సంఘం జిల్లా అధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ అజయ్ కుమార్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విద్య కమిషన్ సభ్యుడు వెంకటేశ్వర్ ఆర్ఎంపీ వైద్యం చేయడంతోనే శైలజ ప్రాణప్రాయ స్థితికి చేరుతుందని పేర్కొనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించలేని ప్రభుత్వం గ్రామాలలో క్షేత్రస్థాయిలో ప్రజలకు వైద్య సేవలు అందించే ఆర్ఎంపీ లపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. శైలజ మృతి పై ప్రభుత్వానికి అనుమానాలు ఉంటే ప్రత్యేక కమిటీ వేసి మృతికి కారణాలను తెలుసుకోవాలి కానీ ఇలాంటి చేతగానితనానికి ఆరోపణలకు దిగడం నిదర్శనం అన్నారు. ఆర్ఎంపీలు కేవలం ప్రాథమిక చికిత్స మాత్రమే చేస్తారని గుర్తు చేశారు. మంచిర్యాలలో ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం అందించిన విద్యార్థినికి అక్కడే హైడోస్ ఇంజక్షన్లు మాత్రలు ఇవ్వచ్చు కదా లేక హైదరాబాదులో అయినా చికిత్స వికటించి ఉండవచ్చు కానీ అది వదిలిపెట్టి తమపై ఆరోపణ చేయడం సరికాదన్నారు. విద్యా కమిషన్ సభ్యుడు మాటలతో విద్యార్థిని మృతిపై అనుమానాలు మరింత బలమవుతున్నాయన్నారు. శైలజ మృతదేహానికి రీ పోస్టుమార్టం చేపట్టి అసలైన నిజాలు నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు.







ప్రసిద్ధ శైవక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. తెల్లవారుజాము నుంచే ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. ముందుగా ధర్మగుండంలో స్నానాలు ఆచరించిన భక్తులు స్వామివారికి తలనీలాలు సమర్పించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారిని 34,594 మంది భక్తులు దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు పేర్కొన్నారు.

- ప్రజానావ, వేములవాడ

# అథ్లెటిక్స్‌లో జిల్లా అగ్రస్థానానికి కృషి

**మాస్టర్ అథ్లెటిక్ అసోసియేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన అధ్యక్షుడు సంగ స్వామి యాదవ్**




**ప్రజానావ, సిరిసిల్ల:** మాస్టర్ అథ్లెటిక్ అసోసియేషన్ (ఏంఏఏ) రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులుగా వేములవాడకు చెందిన సంగ స్వామి యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం సిరిసిల్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో మాస్టర్ అథ్లెటిక్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ క్రమంలో అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా సంగ స్వామి యాదవ్ ఎన్నికవ్వగా, కార్యదర్శిగా చింతలపల్లి మునీందర్ రెడ్డి, చీఫ్ ప్యాట్రన్ గా ఎల్లాల రవీందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా గడ్డం సత్యనారాయణ రెడ్డి, గొట్టే శేఖర్ లు ఎన్నికయ్యారు. వీరితో పాటు జాయింట్ ఆర్గనైజేషన్ సెక్రటరీగా డాక్టర్ లక్ష్మణ్, క్యాషియర్ గా నాయిని శంకర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా కటకం చంద్రయ్య, మహిళ విభాగం జనరల్ సెక్రటరీగా రామాంజమ్మ, ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా బెహల ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు స్వామి యాదవ్ మాట్లాడుతూ ఒక క్రీడాకారుడిగా, ఆటలపై అమితాసక్తి కలిగిన వ్యక్తిగా క్రీడలతో పాటు క్రీడాకారుల అభివృద్ధిని ప్రోత్సహిస్తానని, భవిష్యత్తులో జరిగే అన్ని రకాల అథ్లెటిక్ పోటీల్లో రాజన్న సిరిసిల్ల జిల్లాను రాష్ట్రంలోనే కాకుండా జాతీయ స్థాయిలోనూ అగ్రగామిగా నిలిపేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లాకు సంబంధించిన అథ్లెటిక్ క్రీడాకారులు అథ్లెటిక్ పోటీల్లో అన్ని స్థాయిల్లో రాణించేలా వారికి తన వంతు సహకారం అందిస్తానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పుల గంగాధర్, మహేష్, లింగంపల్లి కిరణ్, బూర్ల శ్రీనివాస్ లతో క్రీడా అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రతి ఊరికి రోడ్డు వేసే విధంగా కృషి చేస్తా

**కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ ఇన్చార్జి ఆడే గజేందర్**



**ప్రజానావ, నేరడిగొండ (ఇచ్చోడ ) :** బోథ్ నియోజకవర్గంలోని ప్రతి ఊరికి రోడ్డు వేసే విధంగా చేస్తానని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ అన్నారు. ఆదివారం ఇచ్చోడ మండలంలోని సోన్ పల్లి గ్రామానికి తన ఎస్డిఆర్ నిధుల నుంచి 96 వేల రూపాయలతో (బ్రిడ్జ్ మరమత్తులు) పనులకు కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రజా ప్రభుత్వంలో బోథ్ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగానే అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇచ్చోడ వ్యవసాయ శాఖ అధ్యక్షులు సత్యవతి –కోటేష్, ఉపాధ్యక్షులు శేషురావు , బ్లాక్ అధ్యక్షులు మహమూద్ ఖాన్, ప్రఫుల్ చందర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఈశ్వర్,షాదుల్లా, చోలే ప్రభాకర్, కుర్మే మహేందర్, మాణిక్రావు పటేల్, శివకాంత్, మండల నాయకులు గ్రామస్తులున్నారు.

## ప్రభుత్వ వైఫల్యంతోనే విద్యార్థుల అవస్థలు

**బిఆర్ఎస్వి ఇంచార్జ్ ముస్తఫా**



**ప్రజానావ, ఆసిఫాబాద్ టౌన్ :** ప్రభుత్వ వైఫల్యం వల్లే విద్యార్థులు గురుకులాలు, వసతి గృహాల్లో అవస్థలు పడుతున్నారని బి ఆర్ ఎస్ వి జిల్లా ఇన్చార్జ్ ముస్తఫా ఆరోపించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు గురుకులాల పరిస్థితులపై అధ్యయనం చేసేందుకు ఎమ్మెల్యే కోవలక్ష్మి ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమాన్ని విద్యార్థి విభాగం నేతృత్వంలో చేపట్టడం జరిగిందన్నారు. జిల్లాలో 40 పైచిలుకు గురుకులాలు, వసతి గృహాల్లో వారం రోజుల పాటు సందర్శించడం జరిగిందని తెలిపారు. ఎక్కడ చూసినా అపరిశుభ్రత నాణ్యతలేని భోజనం దర్శనమిచ్చాయని తెలిపారు. అంతేకాకుండా విద్యార్థులకు కనీస మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. ఎంతోమంది విద్యార్థులు ఎలర్జీ తోపాటు ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు చల్లటి నీళ్ల స్నానం చేస్తూ ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. అసౌకర్యాల మధ్య విద్యార్థులు విద్యపై ఇలా దృష్టి పెడతారని ప్రశ్నించారు. విద్యాశాఖపై ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవాలని డిమాండ్ చేశారు. శైలజ కుటుంబానికి 50 లక్షల ఎక్స్‌గ్రేషియా, 5 ఎకరాల ప్రభుత్వ భూమి, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ హైమద్, పార్టీ మాజీ అధ్యక్షుడు గంధం శ్రీనివాస్, బృందం సభ్యులు రాజ్ కుమార్, తాజ్ , సిర్పూర్ నియోజకవర్గం కన్వీనర్ శ్యామ్ రావు ,మాజీ కౌన్సిలర్ మనోహర్ , పట్టణ అధ్యక్షుడు హైమద్ బిన్ అబ్దుల్లా, నాయకులు నిసార్, రవి, భీమేష్ , రాకేష్ ,శైలేష్ , మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# డీజిల్ చోరీ..

**వరుస దొంగతనాలతో ఆందోళన చెందుతున్న గ్రామస్తులు**



**ప్రజానావ, నర్సాపూర్ జి :** ట్రాక్టర్ లోని డీజిల్ చోరీ అయిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. ముద్దం రాజారెడ్డి ఖాళీ స్థలంలో గ్రామానికి చెందిన మాదరి సుధాకర్ ముసుకు సురేష్ ట్రాక్టర్లను రాత్రి ఖాళీ స్థలంలో నిల్చోబెట్టి ఇంటికి వెళ్ళారు. తిరిగి ఉదయం పూట గమనించగా ట్రాక్టర్ లోని డీజిల్ చోరీ అయినట్లు గుర్తించారు. దాదాపు పదివేల రూపాయలు విలువగల డీజిల్ చోరీ అయినట్లు బాధితుడు తెలిపారు. గతంలో కూడా ఇలాంటి దొంగతనాలు జరగడంతో గ్రామంలో ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారు. గతంలో కూడా రోడ్డు పక్కన ఉన్న ఇంటి పరిసరాల నుంచి మూగ జీవుల దొంగతనాలు కలకలం సృష్టించాయి. ఏది ఏమైనా వరుస దొంగతనాలతో గ్రామస్తులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.



## ఇటు వృత్తి.. అటు కుటుంబం!

ప్రతి మనిషి తకడానికి తన కుటుంబాన్ని పోషించుకోవడానికి వివిధ రకాల పనులు చేస్తూ, అందులోనే తమ ఆనందాన్ని వెతుక్కుంటారనడానికి ఈ చిత్రమే ఉదాహరణ. ఓ యువకుడు తన వాహనంపై కోతులను తరిమే వస్తువులను అమ్ముతూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఆదివారం సెలవు దినం కావడంతో ఓవైపు తన వృత్తిని కొనసాగిస్తూనే.. మరోవైపు కుటుంబాన్ని అదే వాహనంపై ఊరూరా తిప్పుతూ వారిలో సంతోషాన్ని నింపాడు.

- ప్రజానావ, కోనరావుపేట

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
సోమవారం
9 డిసెంబర్ 2024


# బెల్లం తినడం వల్ల ప్రయోజనాలెన్నో

**ప్రజానావ, పలాస కాశీబుగ్గ :** భోజనం చేసిన తర్వాత బెల్లం తినడం వల్ల గ్యాస్ ఉబ్బరం పూర్తిగా తగ్గిపోతుంది భోజనం చేసిన తర్వాత తీపి తినాలనిపించడం సహజం. అన్నిటిని మించి బెల్లాన్ని సేవించినట్లయితే మనం ఆరోగ్యంగా ఉండవచ్చు.జీర్ణక్రియ సాఫీగా జరుగుతుంది.బెల్లం శరీరంలో ని రక్తాన్ని శుద్ధి చేసి మెటబొలిజం ని క్రమబద్దీకరణ చేస్తుంది.ప్రతిరోజూ ఒక గ్లాసు పాలు లేదా నీటి తో బెల్లాన్ని సేవించినట్లయితే పొట్టని చల్లబరిచి గ్యాస్ ఉబ్బరాన్ని నివారిస్తుంది ఎవరికైతే గ్యాస్ ప్రాబ్లమ్ ఉంటుందో వారు ప్రతిరోజూ ఈ బెల్లాన్ని భోజనం అనంతరం తప్పనిసరి చేయాలి.బెల్లం లో వుండే ప్రముఖ ధాతువు ఇనుము కావున బెల్లాన్ని ఎనీమియా రోగులకు ఇచ్చినచో మంచి ఫలితం ఉంటుంది. మరీ ముఖ్యంగా మహిళలు బెల్లాన్ని సేవించడం అత్యావశ్యకమైనది. చర్మం కోసం, బెల్లం రక్తం లోని ప్రమాదకరమైన టాక్సిన్ల ను దూరం చేసి చర్మానికి మంచి మెరుపు నిచ్చి మొటిమలు ని నివారిస్తుంది బెల్లం యొక్క గుణం వేడిచేయడం.కావున దీనిని మనం జలుబు ,దగ్గు, రొంప లాంటివాటికి ఉపశమనం ఇస్తుంది.జలుబు వలన బెల్లం తినలేనట్లయితే చాయ్ లేదా లడ్డు లో కూడా వాటిని



కలిపి సేవించవచ్చు.శక్తి కోసం, బాగా నీరసం బలహీనత లక్షణాలు కనిపించగానే,బెల్లం సేవించినట్లయితే మీ ఎనర్జీ లెవెల్ త్వరగా పెరుగుతుంది. దీని వల్ల షుగర్ లెవెల్ కూడా పెరగదు. రోజంతా పనిచేసిన తర్వాత మీకు అలసట గా అనిపిస్తే వెంటనే బెల్లాన్ని తినేయండి.

.బెల్లం శరీర ఉష్ణోగ్రత ని నియంత్రణ లో ఉంచుతుంది. దీని ఆంటి అలెర్జిక్ తత్వం వలన దమ్ము ఆస్తమా రోగులు తీసుకొంటే మంచి ఫలితాలు వుంటాయి.మోకాళ్ళ నొప్పుల కి విశ్రాంతి, బెల్లం ముక్క తో కొద్దిగా అల్లం కలిపి తీసుకుంటే, మోకాళ్ళ నొప్పులు తగ్గిపోతాయి.బెల్లం తో కలిసి చేసిన పరమాన్నం తింటే గొంతు మరియుమాట హయిగా వస్తాయి.

బెల్లాన్ని నల్లనువ్వుల తో పాటు లడ్డు చేసుకోని తింటే చలికాలంలో ఆస్తమా ఇబ్బంది పెట్టదు.శీతకాలంలో నంజు బాగా తయారైతే బెల్లాన్ని పాపిడి రూపంలో చేసుకుని సేవించండి.

బెల్లాన్ని నెయ్యితో కలిపి తీసుకొంటే చెవి నొప్పి పూర్తిగా తగ్గిపోతుంది..భోజన ము తర్వాత బెల్లం తీసుకొంటే అసిడిటీ తగ్గిపోతుంది.ఐదు గ్రాముల శొంఠి పది గ్రాముల బెల్లం ఉండలు గా చేసి తీసుకొంటే జాండిస్ (పీలియావ్యాధి)పచ్చ కామెర్లు వారికి లాభసాటిగా ఉ ంటుంది.బెల్లం హాల్వా తీసుకొంటే జ్ఞాపకశక్తి పెరుగుతుంది.అయిదు గ్రాముల బెల్లం అంతే పరిమాణంలో ని ఆవాల నూనె( మస్టర్డ్ ఆయిల్) తో కలిపి తీసుకొంటే శ్వాస సంభందిత వ్యాధులు నయమవుతాయి.

# గురుకుల సమస్యల పై సర్కారు నిర్లక్ష్యం వీడాలి

- బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి, గురుకుల బాట జిల్లా ఇన్చార్జి ఆవాల హరిబాబు



**ప్రజానావ, హుజురాబాద్ :** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు గురుకుల బాట కార్యక్రమం నవంబర్ 30 నుండి డిసెంబర్ 8 వరకు నిర్వహించామని ఈ కార్యక్రమం నేటితో గురుకుల బాట ముగిసిందని బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి, గురుకుల బాట జిల్లా ఇన్చార్జి ఆవాల హరిబాబు అన్నారు. హుజురాబాద్ పట్టణంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో నాలుగు నియోజకవర్గాలలోనీ ఉన్న అన్ని గురుకులాలను, సంక్షేమ హాస్టల్ లను, కస్తూర్బా హాస్టల్ ను జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల స్థానిక బిఆర్ఎస్వి నాయకులు గురుకుల బాట కార్యక్రమాన్ని విజయవంతం చేశారని వారందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో ద్వారా గురుకులాలలో ఉన్న అనేక సమస్యలను బిఆర్ఎస్వి నాయకులు గుర్తించడం జరిగిందనీ ఆ వివరాలను నివేదిక రూపంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో వేసిన కమిటీకి అందజేస్తామని తెలిపారు. ఈ విద్యా సంవత్సరం మొదలై ఆరు నెలలు గడుస్తున్న నేటికీ హాస్టల్ విద్యార్థులకు పుస్తకాలు, బెడ్ షీట్స్, డ్రెస్సులు, కనీస వసతులు విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందించకపోవడం బాధాకరమని, గురుకుల విద్యార్థులకు చలికాలంలో కూడా దుప్పట్లు ఇవ్వకుండా పేద విద్యార్థులపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని పేర్కొన్నారు.గత ప్రభుత్వ హయాంలో గురుకులాలకు సన్న బియ్యం నీ పంపిణీ చేస్తే నేడు కొన్నిచోట్ల దొడ్డిబియ్యం పంపిణీ జరుగుతుందని ఈ విషయాన్ని గుర్తించామని, కొన్ని చోట్ల మెనూ సరిగా అమలు చేయడం లేదని వారికి ఇచ్చే పౌష్టికాహారంలో సరిగా అందివ్వడం లేదని విద్యార్థులు మా దృష్టి తీసుకువచ్చారనీ భోజనం సరిగా లేదని విషయాన్ని, నేటికీ కాస్మోటిక్స్ అందలేదు. అనేకమైన అంశాలను విద్యార్థులు వారి తల్లిదండ్రులు మా దృష్టికి తీసుకువచ్చారని, గురుకులాల్లో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక ఇంకుడు గుంతల ద్వారా స్టోర్ అయిన వాటర్ ద్వారా పాఠశాల ప్రాంగణంలో దుర్వాసనతో అనేక గురుకులాలు నడుస్తున్నాయి. దీనిపై ప్రభుత్వం దృష్టి సారించాలని సూచించారు. అనేకచోట్ల అద్దె భవనాలలో కొనసాగుతున్న పాఠశాలలకు సరైన సమయంలో కిరాయిలు ఇవ్వకపోవడం వల్ల యజమానులు స్కూళ్లకు తాళాలు వేస్తున్నారని అన్నారు.మోడల్ స్కూల్లో వంట గదులు పర్మినెంట్ బిల్డింగ్ లేక బయటనే చేస్తున్నారని అదేవిధంగా వాటికి ఉ పయోగించే మిషన్ భగీరథతో వచ్చిన వాటర్ ను ఉ పయోగించడం ద్వారా విద్యార్థులకు పెట్టే భోజనంలో రంగు మారుతుందని గుర్తించామని అలాంటి సమస్యలను పరిష్కరిం చాలని కోరారు. వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించాలని డిమాండ్ చేస్తూ జిల్లాలో ఉన్నటువంటి సంక్షేమ హాస్టల్ లో నాణ్యమైన భోజనాన్ని అన్ని రకాల కాస్మోటిక్స్ ను వెంటనే అందించాలని డిమాండ్ చేస్తూ వారికి అన్ని రకాల సదుపాయాలు అందించే వరకు బిఆర్ ఎస్ పార్టీ విద్యార్థి విభాగం సంక్షేమ హాస్టల్ల వెంట వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తుందని బిఆర్ ఎస్వి రాష్ట్ర కార్యదర్శి, గురుకుల బాట జిల్లా ఇన్చార్జి ఆవాల హరిబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో హరీష్ వర్మ, అనిల్, భరత్, అరవింద్, శ్రీకాంత్, కౌశిక్, హరీష్, సాగర్, భూపతి, పృధ్వీ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల కష్టాలలో అండగా నేనుంటా

- ఎస్ఆర్ఎస్పి కాల్వ మరమ్మతులకు 20 వేల నగదు అందజేసిన ప్రణవ్
- హర్షం వ్యక్తం చేస్తున్న పలు గ్రామాల రైతులు



**ప్రజానావ, కమలాపూర్ :** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని పలు గ్రామాలలో ఎస్ ఆర్ ఎస్ పి కెనాల్ కాలువ ద్వారా వ్యవసాయం సాగిస్తున్న రైతన్నలను ఆదుకునేందుకు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రణవ్ ముందుకు వచ్చారు. ఎస్ ఆర్ ఎస్ పి కెనాల్ కాల్వ మరమ్మత్తుల కోసం రైతులకు 20 వేల రూపాయలను అనుచరులతో పంపించారు. నగదు మొత్తాన్ని రైతులకు నేడు అందించడంతో ఆనందాన్ని వ్యక్తం చేయడంతో పాటుగా రైతులకు ప్రణవ్ అండగా ఉంటున్నారని వారికి రుణపడి ఉంటామని రైతులు పేర్కొన్నారు. మరమ్మతులు సహాయంతో నీరు సమృద్ధిగా చేరి తమ పంటలు పండుతాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు చరణ్ పటేల్, డాక్టర్ మౌటం కుమారస్వామి, మాజీ సర్పంచ్ కెత్తె రవీ, కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేత్తె విజేందర్, తాటిపాముల రాములు, రమణారెడ్డి, బోయిని విజయ్, మామిడాల సమ్మయ్య, బోయిని శివ, మేకల రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాల పైన విమర్శలా

కనగండ్ల తిరుపతి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు



**ప్రజానావ, బెజ్జంకి:** గత ప్రభుత్వమే అనుమతులు ఇచ్చింది అని ఇప్పటి కాంగ్రెస్ నేతలు ప్రచారం చేస్తున్నారని,వాస్తవానికి ఒక ఇండస్ట్రీ అనుమతి ఇవ్వడానికి ఇక్కడ ఉన్న ప్రజా ప్రతినిధులకు ఎలాంటి సంబంధం ఉ ండదవని గతంలో తెలంగాణ డెవలప్ కావాలన్న ఉద్దేశంతో సింగల్ విండో అనుమతులు అధికారులు ఇవ్వడం జరిగిందని,ఫ్యాక్టరీ కాంగ్రెస్ పార్టీకి చెందిన రాజస్థాన్ నాయకుడిదని అట్టి ఫ్యాక్టరీతో ఇక్కడ ఉన్న నాయకులకు సంబంధాలేంటో ప్రజలకు తెలియజేయాలని,నిర్మల్ లో రద్దు చేసినట్టు ఇక్కడ కూడా ఫ్యాక్టరీ రద్దు చేయాలని లేదంటే మరో ఉద్యమం తలెత్తుతుందని హెచ్చరించారు,నాయకుల కనుసైగల్లోనే ఇక్కడ ఫ్యాక్టరీ నిర్మాణం జరుగుతుందని,గత సంవత్సరం ఎన్నికల్లో భాగంగా గుగ్గిలకు ప్రచారానికి వెల్లిన నాయకులు ఇథనాల్ ఫ్యాక్టరీని రద్దు చేపిస్తానని చెప్పి,పోలీస్ ప్రహారాలో ఫ్యాక్టరీ పనులు ప్రారంభం చేసి ఇప్పుడు ఎందుకు ఆ మాటను తప్పుతున్నారో,ప్రజలు కాలుష్యంలో కొట్టుమిట్టాడిన కూడా రద్దు చేయట్లేదు అని,పోరాటం అనేది బిఆర్ఎస్ పార్టీకి కొత్త కాదని తెలంగాణ కోసం 14 సంవత్సరాలు పోరాటం చేసినం,ఫ్యాక్టరీ రద్దు చేయడం కోసం ప్రజల తరఫున పోరాటం చేస్తామని,ఫ్యాక్టరీ యాజమాన్యంతో మాట్లాడి ప్రభుత్వం వెంటనే అనుమతులు రద్దుచేసి ప్రజలను కాపాడవల్సిందిగా కోరారు.


## ఆర్థిక సాయం



**ప్రజానావ, గోదావరిఖని :** స్థానిక బస్టాండ్ కాలనీలో నివసిస్తూ ఆటో డ్రైవర్ గా జీవనం కొనసాగిస్తున్న రాజనర్సు అనే ఆటో డ్రైవర్ సుమారు ఐదు నెలల క్రితం పక్షవాతం రావడంతో వారి కుటుంబం రోడ్డున పడింది. ONPOSSIVE సభ్యులు ఆధ్వర్యంలో 15 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ సతీమణి మనాలి ఠాగూర్ ONPOSSIVE సభ్యులు 15 వేల రూపాయలు మనాలి ఠాగూర్ చేతుల మీదుగా రాజనర్స్ కు ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది.కార్యక్రమంలో పాల్గొన్నవారు వేముల మహేందర్ రాదండి బాలయ్య కాసెట్టి ప్రభాకర్ శ్రవణ్ కుమార్ గంటి శంకరయ్య విగ్నేష్ యూట్యూబ్ ప్రశాంత్ రాజు గౌతం చంద్రమౌళి ప్రభుదాస్ సభ్యులు పాల్గొన్నారు.


## వికలాంగుల సర్టిఫికెట్ కోసం

**రెండు సంవత్సరాల పోరాటం**
**ఎమ్మెల్యే అమిలినేని చొరవతో. సర్టిఫికెట్ జారీ..**
**కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబం**



**ప్రజానావ, కళ్యాణదుర్గం :** కళ్యాణదుర్గం మండలం బోరంపల్లి గ్రామానికి చెందిన అక్కులప్ప గారి కురుబ రామాంజినేయులు జనవరి 2022 సంవత్సరం లో యాక్స్ డెంట్ జరిగి కుడు కాలు పూర్తిగా డ్యామేజ్ అయింది. నడవలేని స్థితిలో ఉన్నాడు. సదరం సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నాడు. ఎన్ని సార్లు అస్పత్రి, సచివాలయాలు చుట్టూ తిరిగిన ఫలితం రాలేదు. ప్రజావేదిక వద్ద అప్పట్లో దరఖాస్తు చేసుకున్న అప్లికేషన్ పెట్టి ఎమ్మెల్యే శ్రీ అమిలినేని సురేంద్ర బాబు విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి సదరం సర్టిఫికెట్ జారి అయ్యేలా చూసారు. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు అదేశలతో.. స్థానిక గ్రామ టిడిపి నాయకులు ఉప సర్పంచ్ కురుబ మల్లికార్జున, మారెప్ప, రంగారెడ్డి, యూ.రామాంజినేయులు,గ్రామ అధ్యక్షులు చాకలి వెంకటేశులు, ముదేప్ప ఉమేష్, పెద్దరామప్ప రమేష్, తదితరులు వారి ఇంటి వద్దకు వెళ్లి సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది.

## ప్రశాంతంగా డిపార్ట్మెంటల్ పరీక్ష



**ప్రజానావ, రామగిరి :** తెలంగాణ పబ్లిక్ సర్వీసు కమిషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన డిపార్ట్మెంటల్ పరీక్ష మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల లో ప్రశాంతంగా ముగిసింది.ఉదయం జరిగిన పరీక్షలో 140 మందికి గాను 39 మంది గైర్హాజరు కాగా 101 మంది హాజరైనట్లు ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్ రెడ్డి తెలిపారు.మధ్యాహ్నం జరిగిన పరీక్షలో 140 మందికి హాజరు కాగా 28 మంది గైరహాజరైనారు. డిపార్ట్మెంటల్ పరీక్ష సందర్భంగా రామగిరి ఎంపీడీవో ఆధ్వర్యంలో పన్నూరు గ్రామపంచాయతీ సిబ్బంది సానిటేషన్ చేశారు.రామగిరి పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## ప్రమాద బీమా చెక్కును అందజేసిన జనసేన పార్టీ



**ప్రజానావ, పలాస కాశీబుగ్గ:** పలాస జన జనసైనికుని కుటుంబానికి, 5 లక్షల ప్రమాద బీమా చెక్కును అందజేసిన జనసేన పార్టీ పీఏసీ చైర్మన్, పౌర సరఫరాల శాఖామాత్యులు నాదెండ్ల మనోహర్ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాకు చెందిన జనసేన క్రియాశీలక సభ్యులు వేర్వేరు ప్రమాదాల్లో మృతి చెందారు. రోడ్డు ప్రమాదములో ప్రాణాలు కోల్పోయిన పలాస నియోజకవర్గం కాశీబుగ్గ కి చెందిన శిష్టు యుగంధర్ అనే జనసైనికునకు ఈ రోజు విజయనగరంలో రూ.5 లక్షల బీమా చెక్కును పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖామాత్యులు నాదేండ్ల మనోహర్ శిష్టు యుగంధర్ కుటుంబానికి అందచేశారు. ఆ కుటుంబానికి పార్టీ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. జనసేన అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ కార్యకర్తల క్షేమాన్ని కోరుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు పీసిని చంద్రమోహన్ , పలాస నియోజకవర్గం ఇంచార్జ్ దుర్గా రావు ,జనసేన పార్టీ నాయకులు కోన కృష్ణారావు పాల్గొన్నారు.

# ప్రజానావ


ప్రతి అక్షరం జనం కోసం..




# సంతాజీ జగన్నాడే మహారాజ్ జయంతి

- సంతాజీ జగన్నాడే మహారాజ్ విగ్రహ అవిష్కరణ

**ప్రజానావ, ఆసిఫాబాద్ టౌన్ :** గాండ్ల తెలికులస్తుల ఆరాధ్య దైవం భక్త తుకారాం అభంగాల రచయిత సంత్ సంతాజీ జగన్నాడే మహారాజ్ 400వ జయంతి వేడుకల్లో అసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం కు ౹్రమాంభీం జిల్లా ఆధ్వర్యంలో విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో వక్తలు మాట్లాడుతూ సంతాజి జగన్నాడే మహారాజ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ అలీ బిన్ అహ్మద్, మాజీ ఎంపీపీలు మల్లికార్జున్ యాదవ్ , బాలేశ్వర్ గౌడ్ , గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం రాష్ట్ర సమన్వయ స మితి అధ్యక్షులు సంగెం రవి కుమార్, గాండ్ల సంఘం జి ల్లా అధ్యక్షులు వెంకటరాజం,మధుసూదన్,జిల్లా యూత్ అద్యక్షులు భూమేష్, స్థానిక నాయకులు , కాంగ్రెస్ మం డల అధ్యక్షుడు చరణ్, బిజెపి రాష్ట్ర నాయకులు బొనగిరి సతీష్, ఎమ్మార్పీఎస్ నాయకులు కేశవ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్,రాష్ట్ర యువజన అధ్యక్షులు





హిప్రే సందీప్, ఉపాధ్యకులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఆకాష్,మండల అధ్యక్షులు మురళి, బళేశ్, మాజీ సర్పంచ్ తుకారాం, మాజీ ఎంపిటిసి తదితరులు పాల్గొన్నారు.

**వాంకిడి లో**

గాండ్ల తెలికులస్తుల ఆరాధ్య దైవం భక్త తుకారాం అభంగాల రచయిత సంత్ శ్రీ సంతాజీ జగన్నాడే మహారాజ్ 400వ జయంతి వేడుకల్లో ఆదివారం వాంకిడి మండల కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహా ఆవిష్కరించి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గాండ్ల తెలికులస్తుల, మాజీ మండల ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయికి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి

**ప్రజానావ, నర్సాపూర్(జీ):** విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో రాష్ట్ర స్థాయికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నర్సాపూర్ విద్యార్థి ఎంపికయ్యారు. నర్సాపూర్ విద్యార్థి కేడేవార్ ప్రదీప్ ప్రదర్శించిన వరదల సమయంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షితంగా కాపాడటం అనే ప్రాజెక్టు రాష్ట్ర స్థాయికి ఎంపిక్కైన సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్ రావ్ ఉపాధ్యాయులు తో పాటు తోటి విద్యార్థులు అభినందించారు.

## విద్యుత్ షాక్ తో వివహిత మృతి



**ప్రజానావ, బెల్లంపల్లి :** విద్యుత్ షాక్ తో వివహిత మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నెన్నల పోలీస్ స్టేషన్ పరిధిలో మారెమ్మ వాడకు చెందిన జాంబీ స్వప్న పల్లె సిద్దుతో బెల్లంపల్లిలో శివాలయంలో పెద్దల సమక్షంలో ఈ నెల 4న పల్లె సిద్ధును ప్రేమ వివాహం అయింది. ఆదివారం ఉదయం స్నానానికని బకెట్లో నీళ్ళు వేడిచెద్దామని వాటర్ హీటర్ పెట్టి నీళ్ళు వేడైతున్న తరుణంలో కరెంటే పోయిందని భావించి మరచి బకెట్లో చేయి వేసి విద్యుత్ షాక్ కు గురై మృతి చెందింది. మృతురాలి తండ్రి జాంబి చీకటి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

## 14న జాతీయ లోక్ అదాలత్

**బెజ్జూర్ ఎస్ఐ ప్రవీణ్**



**ప్రజానావ, బెజ్జూర్ :** ఈనెల 14వ తేదీన సిర్పూరు కోర్టులో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, ఈ అవకాశాన్ని కక్షి దారులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ ప్రవీణ్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో క్రిమినల్ కేసుల గురించి స్థానిక పోలీస్ స్టేషన్ లో, సివిల్, ప్రీ లిటిగేషన్, బ్యాంకింగ్, విద్యుత్, భూ తగాదాలు, వివాహ, కుటుంబ కేసులు, వాహన ప్రమాదాలు, చిట్ ఫండ్, చెక్ బౌన్స్ ఇతర కేసుల గురించి సిర్పూరు కోర్టులో సంప్రదించాలని పేర్కొన్నారు.

## డాక్టర్ రమేష్ రెడ్డి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం



**ప్రజానావ, నేరడిగొండ :** బోథ్ మండలంలోని నిగిని గ్రామ సమీపంలో గత నాలుగు రోజుల పాటు కొనసాగుతున్న శ్రీ శిఖర్ కైలాష్ టెకిడి ఆలయ వార్షికోత్సవంలో నిర్మల్ జిల్లా ప్రముఖ వైద్యుడు రమేష్ రెడ్డి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేసి అక్కడి వచ్చే భక్తులకు ఉచితంగా వైద్య సేవలు అందించారు. ఉచితంగా మందులు, వైద్యులతో వైద్య పరీక్షలు చేశారు ఈ సందర్బంగా సిబ్బంది మాట్లాడుతూ వైద్యులు రమేష్ రెడ్డి ప్రతి సేవా కార్యక్రమంలో ప్రజలకు ఉచిత సేవలు అందించడంలో ముందు వరుసలో ఉ ంటరన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఓ గణేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## రెండవ రోజు కొనసాగుతున్న సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు




**ప్రజానావ, ఆదిలాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ టోర్నమెంట్ లో భాగంగా ఆదివారం జిల్లా కేంద్రం రూరల్ లోని యాపల్ గూడ బోథ్ మండలం , మర్లపల్లి, బేల మండలాల్లోని పలు గ్రామాల్లో సిఎం కప్ క్రీడా పోటీలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా డివైఎస్ఓ వెంకటేశ్వర్లు, యాపల్ గూడ గ్రామంలో పాల్గొని మాట్లాడుతూ, గ్రామ స్థాయి నుంచి ప్రతిభ ఉన్న విద్యార్థులను ప్రోత్సాహకాలు అందిస్తూ,విద్యార్థులు ప్రపంచ స్థాయికి చేరే విధంగా చేయాలనే సంకల్పంతో ఈ పోటీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులు గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ లు, గ్రామ పంచాయతీ కార్యదర్శి , ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# బుద్ధుడి మార్గమే మానవ కళ్యాణ మార్గం

## వాంకిడిలో ఘనంగా 68 వ ధమ్మ చక్ర ప్రవర్తన దివాస్

**ప్రజానావ, వాంకిడి :** మనిషి జీవనంలో సుఖమయ జీవితం గడపడానికి బుద్ధుడి మార్గమే మానవ కళ్యాణ మార్గమని మహారాష్ట్ర లోని నాగపూర్ బంతే మహా థేరో సోమనాథ్ , భారతీయ బౌద్ధ మహా సభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కార్ అన్నారు. ఆదివారం వాంకిడి మండల కేంద్రంలో నిర్వహించిన 68 వ ధమ్మ చక్ర ప్రవర్తన దివాస్ కార్యక్రమంలో వారు హాజరై మాట్లాడుతూ భగవాన్ బుద్ధుని తత్వానమూలంగా భారత దేశ%శీ%లో మనుషులు శిలవంతులుగా మారారని, భిన్నత్వంలో ఏకత్వం తయారైందనీ వారు అన్నారు. ప్రతి ఒక్కరూ కర్తవ్యం తో మెగులుతే శాంతితో జీవనం సార్థకం అవుతుందని వారు అన్నారు. దేశంలో పెరిగిపోతున్న స్వార్థం వల్ల అశాంతి పెరిగిందని,దయాగుణం అలవర్చు కోవడం వల్ల శాంతి విరాజిల్లుతుంది వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మహారాష్ట్రలోని రాజుర పట్టణానికి చెందిన సీనియర్ నాయకులు రాజుజీవన్, నాగోరావు పెద్వకార్, విలకబాయి ఉప్రే,మండల బౌద్ధ మహా సభ అధ్యక్షులు జైరాం, జిల్లా నాయకులు విజయ్ ఉ ప్రె,తిరుపతి,నినేష్,శ్యామ్ రావు, మండల అంబేద్కర్ య-ువజన సంఘం నాయకులు దుర్గం సునీల్ , విలాస్,రాజేంద్ర ప్రసాద్,హంస రాజ్, జయంత్ కుమార్, విఠల్, రాజేశ్వర్, పాండు, అరుణ్, సందీప్, ప్రతాప్,ఇంద్రజిత్, శివాజీ,ప్రశాంత్, మహిళ మండలి సభ్యులు,మండల యువకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.





## ప్రతి ఊరికి రోడ్డు వేసే విధంగా కృషి చేస్తా

**కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ ఇన్చార్జి ఆడే గజేందర్**



**ప్రజానావ, నేరడిగొండ (ఇచ్చోడ ) :** బోథ్ నియోజకవర్గంలోని ప్రతి ఊరికి రోడ్డు వేసే విధంగా చేస్తానని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ అన్నారు. ఆదివారం ఇచ్చోడ మండలంలోని సోన్ పల్లి గ్రామానికి తన ఎఫ్డిఆర్ నిధుల నుంచి 96 వేల రూపాయలతో (బ్రిడ్జ్ మరమత్తులు) పనులకు కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రజా ప్రభుత్వంలో బోథ్ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగానే అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడ వ్యవసాయ శాఖ అధ్యక్షులు సత్యవతి –కోటేష్, ఉపాధ్యక్షులు శేషురావు , బ్లాక్ అధ్యక్షులు మహమూద్ ఖాన్, ప్రపుల్ చందర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఈశ్వర్,షాదుల్లా, చోలే ప్రభాకర్, కుర్మే మహేందర్, మాణిక్రావు పటేల్, శివకాంత్, మండల నాయకులు గ్రామస్తులున్నారు.

## డీజిల్ చోరీ..

**వరుస దొంగతనాలతో ఆందోళన చెందుతున్న గ్రామస్తులు**



**ప్రజానావ, నర్సాపూర్ జి :** ట్రాక్టర్ లోని డీజిల్ చోరీ అయిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. ముద్దం రాజారెడ్డి ఖాళీ స్థలంలో గ్రామానికి చెందిన మాదరి సుధాకర్ ముసుకు సురేష్ ట్రాక్టర్లను రాత్రి ఖాళీ స్థలంలో నిల్చోబెట్టి ఇంటికి వెళ్ళారు. తిరిగి ఉదయం పూట గమనించగా ట్రాక్టర్ లోని డీజిల్ చోరీ అయినట్లు గుర్తించారు. దాదాపు పదివేల రూపాయలు విలువగల డీజిల్ చోరీ అయినట్లు బాధితుడు తెలిపారు. గతంలో కూడా ఇలాంటి దొంగతనాలు జరగడంతో గ్రామంలో ప్రజలు భయబ్రాంతులకు గురి అవుతున్నారు. గతంలో కూడా రోడ్డు పక్కన ఉన్న ఇంటి పరిసరాల నుంచి మూగ జీవుల దొంగతనాలు కలకలం సృష్టించాయి. ఏది ఏమైనా వరుస దొంగతనాలతో గ్రామస్తులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

## ప్రభుత్వ వైఫల్యంతోనే విద్యార్థుల అవస్థలు

**బిఆర్ఎస్వి ఇంచార్జ్ ముస్తఫా**



**ప్రజానావ, ఆసిఫాబాద్ టౌన్ :** ప్రభుత్వ వైఫల్యం వల్లే విద్యార్థులు గురుకులాలు, వసతి గృహాల్లో అవస్థలు పడుతున్నారని బి ఆర్ ఎస్ వి జిల్లా ఇన్చార్జ్ ముస్తఫా ఆరోపించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు గురుకులాల పరిస్థితులపై అధ్యయనం చేసేందుకు ఎమ్మెల్యే కోవలక్ష్మి ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమాన్ని విద్యార్థి విభాగం నేతృత్వంలో చేపట్టడం జరిగిందన్నారు. జిల్లాలో 40 పైచిలుకు గురుకులాలు, వసతి గృహాల్లో వారం రోజుల పాటు సందర్శించడం జరిగిందని తెలిపారు. ఎక్కడ చూసినా అపరిశుభ్రత నాణ్యతలేని భోజనం దర్శనమిచ్చాయని తెలిపారు. అంతేకాకుండా విద్యార్థులకు కనీస మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. ఎంతోమంది విద్యార్థులు ఎలర్జీ తోపాటు ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు చల్లటి నీళ్ల స్నానం చేస్తూ ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. అసౌకర్యాల మధ్య విద్యార్థులు విద్యపై ఇలా దృష్టి పెడతారని ప్రశ్నించారు. విద్యాశాఖపై ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవాలని డిమాండ్ చేశారు. శైలజ కుటుంబానికి 50 లక్షల ఎక్స్గ్రేషియా, 5 ఎకరాల ప్రభుత్వ భూమి, ప్రభుత్వ ఉ ద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ హైమద్, పార్టీ మాజీ అధ్యక్షుడు గంధం శ్రీనివాస్, బృందం సభ్యులు రాజ్ కుమార్, తాజ్ , సిర్పూర్ నియోజకవర్గం కన్వీనర్ శ్యామ్ రావు ,మాజీ కౌన్సిలర్ మనోహర్ , పట్టణ అధ్యక్షుడు హైమద్ బిన్ అబ్దుల్లా, నాయకులు నిసార్, రవి, భీమేష్ , రాకేష్ ,శైలేష్ , మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ తప్పును కప్పిపుచ్చుకునేందుకే ఆర్ఎంపీపై ఆరోపణలు

**ఆర్ఎంపీ, పీఎంపీల సంఘం జిల్లా అధ్యక్షుడు అజయ్ కుమార్**



**ప్రజానావ, ఆసిఫాబాద్ :** ప్రభుత్వం తన తప్పును కప్పిపుచ్చుకునేందుకే ఆర్ఎంపీపై ఆరోపణలు దిగుతున్నారని ఆర్ఎంపీ, పీఎంపీల సంఘం జిల్లా అధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ అజయ్ కుమార్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విద్య కమిషన్ సభ్యుడు వెంకటేశ్వర్ ఆర్ఎంపీ వైద్యం చేయడంతోనే శైలజ ప్రాణప్రాయ స్థితికి చేరుతుందని పేర్కొనడం హాస్యాస్పదంగా ఉ ందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించలేని ప్రభుత్వం గ్రామాలలో క్షేత్రస్థాయిలో ప్రజలకు వైద్య సేవలు అందించే ఆర్ఎంపీ లపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. శైలజ మృతి పై ప్రభుత్వానికి అనుమానాలు ఉంటే ప్రత్యేక కమిటీ వేసి మృతికి కారణాలను తెలుసుకోవాలి కానీ ఇలాంటి చేతగానితనానికి ఆరోపణలకు దిగడం నిదర్శనం అన్నారు. ఆర్ఎంపీలు కేవలం ప్రాథమిక చికిత్స మాత్రమే చేస్తారని గుర్తు చేశారు. మంచిర్యాలలో ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం అందించిన విద్యార్థినికి అక్కడే హైడోస్ ఇంజక్షన్లు మాత్రలు ఇవ్వచ్చు కదా లేక హైదరాబాదులో అయినా చికిత్స వికటించి ఉండవచ్చు కానీ అది వదిలిపెట్టి తమపై ఆరోపణ చేయడం సరికాదన్నారు. విద్యా కమిషన్ సభ్యుడు మాటలతో విద్యార్థిని మృతిపై అనుమానాలు మరింత బలమవుతున్నాయన్నారు. శైలజ మృతదేహానికి రీ పోస్టుమార్టం చేపట్టి అసలైన నిజాలు నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు.

ప్రజా నావ
ప్రతి అక్షరం జనం కోసం..
సోమవారం
9 డిసెంబర్ 2024






- 175 పరుగులకే కుప్పకూలిన టీమ్ఇండియా
- 10 వికెట్ల తేడాతో ఓటమి
- 42 పరుగులతో నితీష్‌రెడ్డి టాప్ స్కోరర్

# పింక్‌బాల్ టెస్టు ఆసీస్‌దే..

**అడిలైడ్:** బోర్డర్ - గావస్కర్ ట్రోఫీ 2024లో భారత్‌కు తొలి ఓటమి ఎదురైంది. పెర్త్ టెస్టులో అద్భుత విజయం సాధించిన టీమ్ఇండియా.. రెండో మ్యాచ్‌లో తేలిపోయింది. అడిలైడ్ వేదికగా జరిగిన పింక్‌బాల్ టెస్టులో ఆసీస్ 10 వికెట్ల తేడాతో గెలిచింది. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 180 పరుగులకు ఆలౌట్ కాగా.. ఆసీస్ 336 పరుగులు చేసింది. రెండో ఇన్నింగ్స్‌లో టీమ్ఇండియా 175 పరుగులే చేయగలిగింది. కేవలం 19 పరుగుల లక్ష్య ఛేదనలో ఆసీస్ వికెట్టేమీ నష్టపోకుండా 3.2 ఓవర్లలోనే  విజయం సాధించింది. ఇన్నింగ్స్ తేడాతో ఓటమిపాలు కాకుండా బయటపడటమే భారత అభిమానులకు కలిగిన ఊరట. తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీ చేసిన ట్రావిస్ హెడ్ (140)కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు వచ్చింది. ఐదు టెస్టుల సిరీస్‌లో ఇరు జట్లూ 1-1తో సమంగా నిలిచాయి. మూడో టెస్టు డిసెంబర్ 14 నుంచి బ్రిస్బేన్ వేదికగా ప్రారంభం కానుంది. తొలి ఇన్నింగ్స్‌లో మిచెల్ స్టార్క్‌కు (6/48) వికెట్లు సమర్పించిన భారత బ్యాటర్లు.. రెండో ఇన్నింగ్స్‌లో ఆసీస్ కెప్టెన్ పాట్ కమిన్స్ (5/57) దెబ్బకు విలవిలాడారు. షార్ట్ పిచ్ బంతులకు సరైన సమాధానం ఇవ్వడంలో వెనుకబడిపోయారు. ఓవర్ నైట్ 128/5 స్కోరుతో మూడో రోజు ప్రారంభించిన కేవలం 47 పరుగులు మాత్రమే చేసి మిగతా ఐదు వికెట్లను కోల్పోయింది. ఇందులో మూడింటిని కమిన్స్ తీశాడు. తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డి (42) కాస్త పోరాడటంతో భారత్‌కు ఇన్నింగ్స్ ఓటమి తప్పింది. రిషభ్ పంత్ (28), శుభ్‌మన్ గిల్ (28), యశస్వి జైస్వాల్ (24) ఫర్వాలేదనిపించారు. కేఎల్ రాహుల్ (7), కోహ్లి (11), రోహిత్ (6), అశ్విన్ (7) విఫలమై నిరాశపరిచారు. ఆసీస్ బౌలర్లలో కమిన్స్ కాకుండా.. బోలాండ్ 3, స్టార్క్ 2 వికెట్లు పడగొట్టారు.



## ఇన్నింగ్స్ ఓటమిని తప్పించిన నితీశ్..

**అడిలైడ్:** పింక్ బాల్ టెస్టులో భారత్ ఓటమి ఖాయం. అయితే.. ఇన్నింగ్స్ ఓటమి భయం మాత్రం తప్పింది. తొలి ఇన్నింగ్స్ లోటు 157 పరుగులతో రెండో ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన టీమ్ఇండియా 175 పరుగులకు ఆలౌటైంది. నితీశ్ కుమార్ రెడ్డి (42) మరోసారి విలువైన పరుగులు చేసి భారత్‌ను ఇన్నింగ్స్ ఓటమి నుంచి తప్పించాడు. దీంతో ఆస్ట్రేలియా ఎదుట కేవలం 19 పరుగుల స్వల్ప లక్ష్యం మాత్రమే ఉంది. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 180 పరుగులకు ఆలౌట్ కాగా.. ఆసీస్ 337 పరుగులు చేసిన సంగతి తెలిసిందే.



## ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్.. మూడో స్థానంలోకి భారత్

**అడిలైడ్:** ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు మూడోసారి చేరాలనే భారత లక్ష్యానికి పింక్ బాల్ టెస్టు ఓటమి ఇబ్బందికరంగా మారింది. అడిలైడ్ వేదికగా జరిగిన రెండో టెస్టులో టీమ్ఇండియాపై ఆసీస్ 10 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. దీంతో డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి భారత్ దిగజారింది. ఇప్పటి వరకూ ఆ స్థానంలో ఉన్న ఆసీస్ టాప్‌లోకి దూసుకొచ్చింది. ఇక రెండో స్థానంలో దక్షిణాఫ్రికా కొనసాగుతోంది. ఆ తర్వాత స్థానాల్లో శ్రీలంక, ఇంగ్లండ్ నిలిచాయి. వచ్చే ఏడాది మార్చి నాటికి టాప్-2లో ఉన్న జట్లు ఫైనల్‌లో తలపడనున్నాయి. అడిలైడ్ టెస్టు ముందు వరకు డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో భారత్ 61.11 శాతంతో తొలి స్థానంలో ఉండేది. ఈ మ్యాచ్ ఓటమితో పాయింట్ల శాతం 57.59 శాతానికి తగ్గి.. మూడో ప్లేస్‌కు పడిపోయింది. 57.69 శాతం నుంచి 60.71 శాతానికి పెరిగి ఆస్ట్రేలియా అగ్రస్థానానికి చేరుకుంది. ఇక దక్షిణాఫ్రికా 59.26 శాతంతో రెండులో కొనసాగుతోంది. శ్రీలంక 50 శాతంతో నాలుగో స్థానంలో ఉంది. న్యూజిలాండ్‌పై (44.23) విజయంతో ఇంగ్లండ్ (45.24 శాతం) ఐదో స్థానంలోకి దూసుకొచ్చింది.

## బుమ్రాను ఎలా వాడుకోవాలో మాకు తెలుసు : రోహిత్

**అడిలైడ్:** ఆతిథ్య ఆసీస్ జట్టు తమకంటే మెరుగ్గా బ్యాటింగ్ చేసి పరుగులు రాబట్టిందని టీమ్ ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ అన్నాడు. భారత్‌కు ఆస్ట్రేలియాకు మధ్య అదే ప్రధాన తేడా అని పేర్కొన్నాడు. మ్యాచ్ తర్వాత నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో రోహిత్ మాట్లాడుతూ టీమ్ ఇండియా ఓటమికి కారణాలను విశ్లేషించాడు. మేము బ్యాటింగ్ సరిగ్గా చేయలేదు. ఎక్కువ పరుగులు సాధ్యం కావని మాకు తెలుసు. కానీ, విదేశాల్లో పరిస్థితులు అనుకూలిస్తే పెర్త్ టెస్టు మాదిరిగా పరుగులు సాధిస్తాం. చిన్న విషయాలకు ఆందోళన పడటంలేదు. ప్రతి బ్యాటర్ భారీ  స్కోర్ చేయాలని ఆశిస్తాడు. కొన్ని సార్లు ఎన్ని రకాలుగా ప్రయత్నించినా సాధ్యం కాదు. చాలా వ్యూహాలపై జట్టులో చర్చించాం. బ్రిస్బేన్‌లో మరింత మెరుగ్గా రాణించడంపై దృష్టి పెట్టాం అని చెప్పాడు. ట్రావిస్ హెడ్ భారీ స్కోర్ కోసం యత్నించాడు.. మేము వికెట్ల కోసం చూశాం. ఈ క్రమంలో మాటల యుద్ధం చోటు చేసుకుంది. అక్కడేమన్నారో నాకు తెలియదు. నేను మ్యాచ్‌పైనే దృష్టిపెట్టాను. ఈ విషయాన్ని మరీ అంతగా పట్టించుకుంటారని అనుకోను. ఇలాంటి జట్లు ఆడుతున్నప్పుడు కొన్ని సంఘటనలు జరుగుతుంటాయి. సిరాజ్ పోరాడటానికి ఇష్టపడతాడు. ఒక కెప్టెన్‌గా నేను అతడి దూకుడుకు అండగా నిలవాల్సి ఉంటుంది. ఒకటి రెండు మాటలనుకోవడం తప్పుకాదు. వీటికి హద్దులు ఉన్నాయి. అవి దాటకుండా చూడాల్సిన బాధ్యత నాపై ఉంది. జట్టు కోసం ఏం చేయాలో సిరాజ్‌కు తెలుసు. వికెట్లు సాధించడం అతడి పని.. దాని కోసం అతడు అవసరమైన అన్ని మార్గాలను అనుసరిస్తాడు. బయట విషయాలు బయటే వదిలేయాలి.




ఇలాంటి వాటిని ఎలా డీల్ చేయాలో తెలిసినంత పరిపక్వత ఆటగాళ్లకు ఉంది అని రోహిత్ పేర్కొన్నాడు. షమీ కోసం కచ్చితంగా జట్టు తలుపులు తెరిచే ఉంటాయి. సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నమెంట్ సందర్భంగా అతడి మోకాలు మళ్లీ వాచింది. టెస్టు మ్యాచ్‌లకు అతడి సంసిద్ధతను అది దెబ్బతీస్తోంది. అతడిని ఇక్కడికి తెచ్చి ఆడించాలనుకోవడంలేదు. చాలా కాలం ఆటకు దూరంగా ఉన్నాడు. అతడిని ఒత్తిడికి గురిచేయడం సరికాదు. అతడి విషయంలో అప్రమత్తంగా ఉంటాం” అని టీమ్ ఇండియా కెప్టెన్ పేర్కొన్నాడు. బుమ్రా పని ఒత్తిడి తగ్గించడం ముఖ్యం. నేను అతడితో మాట్లాడాను. అతడి ఫిట్‌నెస్‌ను పర్యవేక్షించడానికి ట్రెయినర్లు, ఫిజియోలు ఉన్నారు. మేము ఏదో ఒక బౌలర్‌తోనే ఆడటం లేదు. మిగిలిన వారు కూడా బాధ్యతలు తీసుకోవాలి.

## అండర్-19 ఆసియా కప్ ఫైనల్‌లో భారత్ ఓటమి

**దుబాయ్:** అండర్-19 ఆసియా కప్ వన్డే టోర్నీ ఫైనల్‌లో భారత కుర్రాళ్లు నిరాశపరిచారు. డిఫెండింగ్ ఛాంపియన్ బంగ్లాదేశ్‌తో జరిగిన టైటిల్ పోరులో యువ భారత్ 59 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. తొలుత బంగ్లాను 198 పరుగులకే కట్టడి చేసిన టీమ్ఇండియా.. బ్యాటింగ్‌లో తేలిపోయింది. 35.2 ఓవర్లలో 139 పరుగులకు ఆలౌటైంది. భారత ఆటగాళ్లలో కనీసం ఒక్క బ్యాటర్ కూడా 30 పరుగులు చేయలేదు. కెప్టెన్ మహ్మద్ అమన్ (26) టాప్ స్కోరర్. తొమ్మిదో స్థానంలో వచ్చిన హార్దిక్ రాజ్ (24), సిద్ధార్థ్ (20), కార్తికేయ (21) పరుగులు చేశారు. ఓపెనర్లు ఆయుష్ మాత్రే (1), వైభవ్ సూర్యవంశీ (9) సింగిల్ డిజిట్ స్కోరుకు పరిమితమయ్యారు. నిఖిల్ కుమార్ (0), హర్వాన్ష్ సింగ్ (6) కూడా నిరాశపర్చారు. బంగ్లా బౌలర్లలో ఇక్బాల్ 3, హకీమ్ తమీమ్ 3, ఫహద్ 2, మరుఫ్, రిజాన్ హసన్ చెరో వికెట్ పడగొట్టారు. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లా 49.1 ఓవర్లలో 198 పరుగులకు ఆలౌటైంది. రిజాన్ హసన్ (47బీ 65 బంతుల్లో 3 ఫోర్లు), షిహాబ్ (40బీ 67 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్), ఫరిద్ హసన్ (39బీ 49 బంతుల్లో 3 ఫోర్లు) ఫర్వాలేదనిపించారు. భారత బౌలర్లలో యుధాజిత్ గుహా 2, చేతన్ శర్మ 2, హార్దిక్ రాజ్ 2.. కిరణ్, కేపీ కార్తికేయ, ఆయుష్ మాత్రే తలో వికెట్ తీశారు. భారత్ గతేడాది ఇ టోర్నీలో సెమీస్‌లో బంగ్లా చేతిలోనే టీమ్ఇండియా ఓడింది.





## రెండో వన్డేలో ఆస్ట్రేలియా మహిళల విజయం

**బ్రిస్బేన్:** ఐసీసీ ఉమెన్స్ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా భారత్, ఆస్ట్రేలియా జట్ల మధ్య వన్డే సిరీస్ జరుగుతోంది. ఇందులో భాగంగా రెండో మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఆస్ట్రేలియా జట్టు మొదట బ్యాటింగ్ చేసి.. నిర్ణీత 50 ఓవర్లకు 8 వికెట్లు కోల్పోయి.. 371 పరుగుల భారీ స్కోరు చేసింది. ఇందులో లిచ్‌ఫీల్డ్ 60, జార్జియా వోల్ 101, ఎల్లీస్ పెర్రీ 105, బెత్ మూనీ 56, పరుగులు చేశారు. అనంతరం 372 పరుగుల లక్ష్యంతో చేజింగ్‌కు దిగిన భారత్ మొదటి నుంచి తడబడింది. రిచా ఘోష్ 54, హర్మన్ ప్రీత్ కౌర్ 38, జెమిమా 43, మిన్ను మణి 46 పరుగులు మినహా ఎవరూ సరిగ్గా రాణించలేదు. దీంతో భారత మహిళల జట్టు 44.5 ఓవర్లకు 249 పరుగుల వద్ద ఆలౌట్ అయింది. దీంతో ఆస్ట్రేలియా మహిళల జట్టు 122 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. ఆస్ట్రేలియా బౌలర్లలో అన్నాబెల్ సదర్లాండ్ 4 వికెట్లతో టాప్ వికెట్ టేకర్ గా నిలిచారు. ఇదిలా ఉంటే మూడు మ్యాచుల వన్డే సిరీస్ ను ఆస్ట్రేలియా జట్టు 2-0 తేడాతో కైవసం చేసుకుంది. అలాగే ఐసీసీ ఉమెన్స్ ఛాంపియన్ షిప్‌లో తమ ర్యాంకును పటిష్టం చేసుకుంది.



## హెడ్ నన్ను దూషించాడు : సిరాజ్

**బ్రిస్బేన్:** ఆసిస్ బ్యాటర్ ట్రావిస్ హెడ్ తనను దూషించాడని టీమిండియా స్టార్ పేసర్ మహ్మద్ సిరాజ్ తెలిపాడు. భారత్, ఆస్ట్రేలియా మధ్య పింక్ బాల్ టెస్టులో రెండో రోజు సిరాజ్, హెడ్ మధ్య మాటల యుద్ధం జరిగిన విషయం తెలిసిందే. హెడ్‌ను అవుట్ చేసిన తర్వాత సిరాజ్ సంబరాలు చేసుకుంటూ పెవిలియన్‌కు వెళ్లాలని సైగ చేయగా.. హెడ్ ఏదో అనుకుంటూ వెళ్లాడు. తాను బాగా బౌలింగ్ చేశావని మాత్రమే చెప్పానని, సిరాజ్ వేరేలా అర్థం చేసుకున్నాడని రెండో రోజు ఆట అనంతరం హెడ్ వ్యాఖ్యానించాడు. హెడ్ వ్యాఖ్యలపై సిరాజ్ స్పందించాడు. ఆదివారం మైదానంలో హర్భజన్ సింగ్‌తో మాట్లాడుతూ.. హెడ్ చెప్పినవీ అబద్ధాలని, అతను తనను దూషించాడని తెలిపాడు. ‘ఓ మంచి బంతిని సిక్సర్ బాదితే ఏ బౌలర్‌కైనా బాధగా ఉంటుంది. ఆ తర్వాతి బంతికే అతన్ని బౌల్డ్ చేయడంతో సంబరాలు చేసుకున్నా. అప్పుడు హెడ్ నన్ను దూషించాడు. నేను అతన్ని ఏం అనలేదు. ప్రెస్ కాన్ఫరెన్స్‌లో అతను అబద్ధాలు చెప్పాడు. బాగా బౌలింగ్ చేశావని చెప్పిన మాట అబద్ధం. నేను అందరినీ గౌరవిస్తాను. కానీ, హెడ్ చేసింది సరైంది కాదు. నాకు అస్సలు నచ్చలేదు.’ అని చెప్పుకొచ్చాడు.

# ప్రజానావ

ప్రతి అక్షరం జనం కోసం..

సినిమా
CINEMA




సోమవారం
9 డిసెంబర్ 2024

## నాకు ఐ లవ్ యూ చెప్పు

**- మృణాళిని రవి**

యంగ్ హీరోయిన్ మృణాళిని రవి 'డీలక్స్' సినిమాతో ఇండస్ట్రీకి పరిచయం అయి ప్రేక్షకులను అలరించింది. తెలుగు, తమిళ చిత్రాలు చేస్తూ తన క్రేజ్ పెంచుకుంటుంది. తెలుగులో గద్దలకొండ గణేష్, మామ మశ్చీంద్ర వంటి చిత్రాల్లో నటించి మెప్పించింది. ఇటీవల 'లవ్ గురు' చిత్రంతో ప్రేక్షకులను అలరించింది. ప్రజెంట్ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ తన ఫొటోలు షేర్ చేస్తోంది. తాజాగా, ఆమె వైట్ చీర కట్టుకుని స్టన్నింగ్ స్టిల్స్‌తో కుర్రాళ్లకు వీకెండ్ ట్రీట్ ఇచ్చింది. అంతేకాకుండా ఈ పోస్ట్‌కు ఆమె "నువ్వు ప్రేమిస్తున్నావు, ప్రేమిస్తున్నావు, నన్ను ప్రేమిస్తున్నాను అని ఐ లవ్ యు చెప్పు" అనే క్యాప్షన్ జత చేసింది. ఇక అది చూసిన నెటిజన్లు రకరకాల కామెంట్లు చేస్తున్నారు. ప్రస్తుతం మృణాళిని ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి.





## హీట్ పుట్టిస్తోన్న నభా నటేష్

తెలుగు చిత్ర పరిశ్రమలో కన్నడ భామల హవా ఈనాటిది కాదు.. బ్లాక్ అండ్ వైట్ రోజుల నుంచి నేటి వరకు కన్నడ కస్తూరిలు తమ అందం, అభినయంతో టాలీవుడ్‌ను ఏలుతున్నారు.నభా నటేష్ చూడచక్కని అందం, క్యూట్ లుక్స్‌తో తెలుగు ప్రక్షకులకు బాగా దగ్గరయ్యారు. 2018లో సుధీర్ బాబు హీరోగా వచ్చిన నన్ను దోచుకుందువటే మూవీ ద్వారా తెలుగు వారిని పలకరించారు. ఈ నేపథ్యంలోనే పూరీ జగన్నాథ్ కళ్లలో పడిన నభా నటేష్ .. ఆయన దర్శకత్వంలో రామ్ పోతినేని హీరోగా తెరకెక్కిన ఇస్మార్ట్ శంకర్‌లో ఛాన్స్ ఇచ్చారు. ఇందులో నటన, డ్యాన్స్, డైలాగ్‌లలో ఇరగదీసిన నభా నటేష్ టాలీవుడ్‌లో తొలి బ్రేక్ అందుకున్నారు. ఈ దెబ్బతో ఈ ముద్దుగుమ్మ టాలీవుడ్‌లో బలంగా జెండా పాతుదుందని అంతా అనుకున్నారు. కానీ ఆ తర్వాత నభా నటేష్ చేసిన డిస్కో రాజా, సోలో బ్రతుకే సో బెటర్, అల్లుడు అదుర్స్, మ్యాస్ట్రో, డార్లింగ్ వంటి చిత్రాలు దారుణ పరాజయాన్ని మూటకట్టుకున్నాయి.



## కావ్య థాపర్ క్యూట్ లుక్స్

చిత్ర పరిశ్రమ విచిత్రమైనది.. అందం, అభినయం, టాలెంట్ వున్న వారికి అవకాశాలు రావు. అదే ఎలాంటి హిట్ లేకపోయినా చేతినిండా అవకాశాలతో కొందరు ముద్దుగుమ్మలు దూసుకొస్తుంటారు. ఈ కోవలోకే వస్తారు ముంబై భామ కావ్య థాపర్. ఈమె ఇండస్ట్రీకి వచ్చి చాలా కాలమే అవుతున్నా ఇంత వరకు సరైన హిట్ పడలేదు. కానీ క్రేజీ ప్రాజెక్ట్స్‌లో అవకాశాలు దక్కించుకుంటోంది. ముంబైలో పుట్టి పెరిగిన కావ్య థాపర్ స్థానిక బాంబే స్కాటిష్ స్కూల్‌లో చదువుకున్నారు. అనంతరం ఠాకూర్ కాలేజ్ ఆఫ్ సైన్స్ నుంచి కామర్స్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. నటనపై ఆసక్తితో తొలుత షార్ట్ ఫిల్మ్స్‌లో నటించారు కావ్య. 2013లో హిందీలో వచ్చిన ఓ షార్ట్ ఫిల్మ్ ద్వారా ఆమె నటనా రంగంలో ప్రవేశించారు. అటు మోడల్‌గానూ ఎంట్రీ ఇచ్చిన కావ్య థాపర్.. పతంజలి, మేక్ మై ట్రిప్ సహా దేశంలోని ప్రముఖ బ్రాండ్‌లకు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎన్నో వాణిజ్య ప్రకటనల్లో నటించారు. "%ఎఅంఘుఎ ఙుఎ 12 జశీశ్రీశ్రీవషీఱశీఅం%: వసూళ్లలో ఎన్టీఆర్‌కే పోటీ ఇస్తోన్న గోపీచంద్ ..12వ రోజు విశ్వం మూవీకి ఎన్ని కోట్లంటే" ఈ క్రమంలో 2018లో వచ్చిన ఈ మాయ పేరిమిటో సినిమా ద్వారా తెలుగువారిని పలకరించారు కావ్య థాపర్. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచినా కావ్య అందాలకు, క్యూట్ లుక్స్‌కు మంచి మార్కులు పడ్డాయి. తర్వాత మార్కెట్ రాజా ఎంబీబీఎస్‌తో తమిళ్‌లో అడుగుపెట్టారు. తెలుగులో వచ్చిన ఏక్ మినీ కథతో కావ్య థాపర్ బాగా నోటెడ్ అయ్యారు. సంతోష్ శోభన్‌తో బోల్డ్ సీన్స్‌లోనూ ఆమె రెచ్చిపోయారు. తర్వాత హిందీలో మిడిల్ క్లాస్ లవ్ అనే సినిమాలో నటించారు. అనంతరం కోలీవుడ్ విలక్షణ నటుడు విజయ్ ఆంటోనీ సరసన బిచ్చగాడులో ఆయనకు హీరోయిన్‌గా నటించారు. తర్వాత రవితేజతో ఈగల్, సందీప్ కిషన్‌తో ఊరి పేరు భైరవ కోన, రామ్ పోతినేనితో డబుల్ ఇస్మార్ట్, గోపీచంద్‌తో విశ్వం వంటి క్రేజీ ప్రాజెక్ట్స్‌లో నటించారు. కానీ దురదృష్టవశాత్తూ ఈ సినిమాలు బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచాయి. అయితే కావ్య మాత్రం తన యాక్టింగ్, డ్యాన్సింగ్ స్కిల్స్‌తో బాగా గుర్తింపు సంపాదించారు. వెండితెరతో పాటు ఓటీటీలోనూ కావ్య థాపర్ దుమ్మురేపుతున్నారు. హిందీలో కాలి పిలి టేల్స్, ఫర్జీ , పంజాబీలో క్యాట్ వంటి వెబ్ సిరీస్‌లలో నటించి సత్తా చాటారు. ప్రస్తుతానికి కావ్య థాపర్ ఏ కొత్త ప్రాజెక్ట్స్‌కి గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదు. " ఆ మాటకు అర్థాలే వేరులే?.. బూతు పురాణం గురించి కావ్య థాపర్" కాగా.. కెరీర్ ప్రారంభంలో ఓ డైరెక్టర్ తనకు కమిట్మెంట్ ఇస్తే నాలుగైదు యాడ్స్‌లో ఆఫర్ ఇస్తానని బేరం పెట్టినట్లు ఇటీవల ఓ ఇంటర్వ్యూలో కావ్య థాపర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇండస్ట్రీలో హీరోయిన్‌గా ప్రూవ్ చేసుకోవాలంటే ఇలాంటి ఎన్నో అవరోధాలను దాటాలని కావ్య చెప్పుకొచ్చారు. ఇక సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉండే ఈ ముద్దుగుమ్మ.. ఎప్పటికప్పుడు హాట్ హాట్ ఫోటో షూట్‌లతో రెచ్చగొడుతుంటారు. తాజాగా బాలి బీచ్‌లో వైట్ కలర్ డ్రెస్‌లో ఎంజాయ్ చేస్తున్నారు. చీకటి పడ్డాక బికినీ లాంటి డ్రెస్‌లో బీచ్‌లో జలకాలు ఆడారు. దీనికి సంబంధించిన ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

Printed, Published and Owned by **Adula Thirupathi,** Printed at Ramani Web Offset Printers, H.No 8-82/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, Published from 2-5-23, Mudhiraj street,Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. **Editor: Adula Thirupathi.** Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277. RNI NO : **TELTEL/2023/87657**